## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 104 | మంగళవారం, జూలై 16, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2


## 'కాళేశ్వరం'లో మా పాత్రేం లేదు!



ఉన్నతస్థాయి నిర్ణయాలనే అమలు చేశాం
జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు ఐఏఎస్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారుల వివరణ
మీరు చెప్పినదంతా.. అఫిడవిట్ల రూపంలో సమర్పించండి
అధికారులకు సూచించిన కమిషన్

2లో



## రుణమాఫీ మార్గదర్శకాలు వడపోతకోసమేనా?

విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యం..
సీఎం క్షమాపణ చెప్పాలి: హరీశ్‌రావు

2లో



# బీసీ కుల గణనకు ఎంత సమయం పడుతుంది?

- కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయండి
- కేంద్రం నిధులు ఆగకుండా త్వరగా ఎన్నికలు
- పంచాయతీరాజ్ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- జానారెడ్డి సలహాలు తీసుకోవాలని సూచన
- 56 అంశాలతో చేపడితే ఐదున్నర నెలలు
- కులగణనపై సీఎంకు అధికారుల వివరణ

హైదరాబాద్, జూలై 15 : పంచాయతీరాజ్ శాఖకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఎట్టి పరిస్థితుల్లో ఆగే పరిస్థితి తలెత్తకూడదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ముందుగా నిర్దేశించుకున్న ప్రకారం రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టేందుకు ఎంత సమయం పడుతుందో చెప్పాలని అడిగారు. కులగణన పూర్తయ్యాక బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించగలుగుతామో ఒక అంచనాకు రావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి తక్షణమే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సోమవారం ఆయన పంచాయతీ ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల పెంపుపై సచివాలయంలో అధికారులతో సమీక్ష జరిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజ నరసింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ముఖ్యనేత కె.జానారెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు సాధ్యాసాధ్యాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే కుల గణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని సీఎం అధికారులను ప్రశ్నించారు. గత పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానం, రానున్న ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును అధికారులు వివరించారు. కర్ణాటకలో 2015లో, బిహార్‌లో 2023లో కులగణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసినప్పటికీ ఇంకా వివరాలు బయట పెట్టలేదని తెలిపారు. 2011లో కేంద్ర ప్రభుత్వం కుల గణనకు ఉపయోగించి ఫార్మట్‌లో 53 కాలాలు ఉన్నాయని, వాటికి మరో మూడు కాలాలు జోడించి కుల గణన చేపడితే ఐదున్నర నెలల్లో పూర్తి చేయవచ్చని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో పంచాయతీ ఎన్నికల విషయంలో అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన కేసులు, వాటి తీర్పులు, పర్యవసానాలను కాంగ్రెస్ ముఖ్యనేత, మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి

(మిగతా 2వ పేజీలో)



## 'అంగన్‌వాడీ'తో పిల్లల భవితకు పునాది: సీతక్క

**పసిప్రాయం నుంచే అక్షరాభ్యాసం చేయించాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లల భవిష్యత్‌కు పునాది వేస్తున్నామని పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.**

ములుగు రూరల్ జూలై 15: పసిప్రాయం నుంచే అక్షరాభ్యాసం చేయించాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లల భవిష్యత్‌కు పునాది వేస్తున్నామని పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ములుగు జిల్లాలోని మహ్మద్‌గౌసపల్లిలో మంత్రి సోమవారం ప్రారంభించారు. 3-5 ఏళ్ల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో

(మిగతా 2వ పేజీలో)



# ఎవర్నీ వదలం

## ఆకాశమే హద్దుగా వైసీపీ నేతల దోపిడీ

- భూముల్లో 35,576 కోట్లు.. గనుల్లో 19,137 కోట్లు దోచారు: సీఎం
- యథేచ్ఛగా సహజ వనరుల లూటీ.. ఎర్రచందనం కోసం అడవులు ఖాళీ
- ప్రజల ఇళ్ల స్థలాల పేరుతో నొక్కుడు.. పేదల అసైన్డ్ భూములూ లాక్కున్నారు
- వైసీపీ నేతల దౌర్జన్యాలతో భూములు, మైన్ లీజులు కోల్పోయినవారు ప్రభుత్వానికి ఫిర్యాదు చేయండి
- రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా

**భూములు, గనులు, అటవీ సంపదపై శ్వేతపత్రం**

అమరావతి, జూలై 15 : గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు పేదలపై ప్రతాపం చూపారని, భూములు, ఆస్తులను బలవంతంగా లాక్కున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజలు తమ భూములు, ఆస్తులు తమ పేరిటే ఉన్నాయా? లేదా? అని పరిశీలన చేసుకోవాలని కోరారు. భూములు తమ పేరిట లేకున్నా.. ఎవరైనా బలవంతంగా, దౌర్జన్యంగా లాక్కున్నా వెంటనే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే గనుల లీజులను భయపెట్టి లాక్కున్నా ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని, జరిగిన అన్యాయాన్ని ధైర్యంగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. 'మీ భూములు, ఆస్తులు, గనుల లీజులను తిరిగి మీకే ఇప్పిస్తాం. ఈ ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా అండగా ఉంటుంది' అని ప్రజలకు భరోసా ఇచ్చారు. సోమవారం సచివాలయంలో

(మిగతా 2వ పేజీలో)




## ఓటమిని ఎదుర్కోవడం చాలా కష్టం!

- వైసీపీకి 11 సీట్లు వస్తే అసెంబ్లీకే రావడం లేదు: పవన్
- పరాజయాలను తట్టుకుని నిలబడ్డాం.. మరొకరైతే పార్టీని వదిలేసేవారు
- పోటీచేసిన 21 చోట్లా గెలవడం భేష్.. 100% స్ట్రైక్ రేటుపై అంతటా చర్చ
- అంబానీ కుమారుడి పెళ్లిలోనూ ఇదెలా సాధ్యమైందని అడిగారు
- వైసీపీ పాలనలో భయంతో బతికారు.. రోడ్లపైకి వచ్చే పరిస్థితి కూడా లేదు
- సొంత ఎంపీనే బంధించి హింసించారు.. చివరికి చంద్రబాబునూ జైల్లో పెట్టారు
- వైసీపీ నేతలు మనకు శత్రువులు కాదు.. రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే
- టీడీపీ, బీజేపీ నేతలను తగ్గించి మాట్లాడొద్దు.. నేతలకు పవన్ సూచన

అమరావతి, జూలై 15 : ఐదేళ్ల కిందటి పరాజయం తర్వాత ఎన్నో దెబ్బలు తట్టుకుని ఇంత దూరం ప్రయాణించడం సాధారణ విషయం కాదని జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మరొకరైతే పార్టీని అప్పుడే వదిలేసేవారని చెప్పారు. గత పాలక పక్షానికి ఇప్పుడు 11 సీట్లు రాగానే అసెంబ్లీకి కూడా రాకుండా ఉండిపోయారని.. అంటే ఓటమిని తట్టుకోవడం అంత సులభం కాదని వ్యాఖ్యానించారు. సోమవారమిక్కడ తమ పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన తరఫున మొన్నటి ఎన్నికల్లో గెలిచిన

(మిగతా 2వ పేజీలో)

# 'కాళేశ్వరం'లో మా పాత్రేం లేదు!

**ఉన్నతస్థాయి నిర్ణయాలనే అమలు చేశాం**

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు ఐఏఎస్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారుల వివరణ**

**మీరు చెప్పినదంతా.. అఫిడవిట్ల రూపంలో సమర్పించండి**

**అధికారులకు సూచించిన కమిషన్**

**ఎస్‌కే జోషి, సోమేశ్, రామకృష్ణారావు, రజత్‌కుమార్, స్మితాసబర్వాల్ హాజరు**



హైదరాబాద్, జూలై 15 : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, అంచనాల సవరణ, టెండర్ల ప్రక్రియలో తమ పాత్రేమీ లేదని ఐఏఎస్, విశ్రాంత ఐఏఎస్ అధికారులు తెలిపారు. ప్రభుత్వం ఉన్నత స్థాయిలో తీసుకున్న నిర్ణయాలను మాత్రమే అమలు చేశామని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాల్లో లోపాలు, అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఎదుట సోమవారం పలువురు సీనియర్ ఐఏఎసలు, విశ్రాంత ఐఏఎసలు హాజరయ్యారు. మాజీ సీఎస్ శైలేంద్రకుమార్ జోషి (ఆన్‌లైన్‌లో), మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్, నీటిపారుదల శాఖ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ముఖ్యకార్యదర్శి వికాసరాజ్, నీటిపారుదల శాఖ ప్రస్తుత కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, మాజీ సీఎం కేసీఆర్‌కు పదేళ్లు కార్యదర్శిగా పనిచేసిన స్మితా సబర్వాల్ విచారణకు హాజరై, వాద నలు వినిపించారు. బ్యారేజీల నిర్మాణ ప్రాంతాల ఎంపిక, నిర్మాణంలో మీ పాత్ర ఏంటి? అని కమిషన్ ఆరా తీసింది. బ్యారేజీల నిర్మాణానికి పరిపాలనాపరమైన అనుమతులు, కాంట్రాక్టర్లకు పనులు అప్పగించిన తీరు, వారితో చేసుకున్న ఒప్పందాలు, వాటి అమలు, అంచనాల సవరణ, ఉల్లంఘనలు తదితర అంశాలపై వారిని ప్రశ్నించినట్లు సమాచారం. నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను విచారించి, ఇప్పటికే సేకరించిన సమాచారం ఆధారంగా ఐఏఎస్, మాజీ ఐఏఎస్ అధికారులపై కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలపైనా లోతుగా విచారించినట్లు సమాచారం. అంచనా వ్యయ ఆమోదం, పరిపాలనా అనుమతులు, సవరణ అంచనాలు, నిధుల విడుదల, కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతులు, దాని ద్వారా రుణాలు సమీకరించిన తీరు తదితర అంశాలపై వారిని ప్రశ్నించినట్లు తెలిసింది. ఏ నిర్ణయం కూడా తాము తీసుకోలేదని, అన్నీ ఉన్నతస్థాయిలోనే జరిగాయని అధికారులు తెలిపినట్లు సమాచారం. ఉన్నతస్థాయిలో జరిగిన నిర్ణయాలనే అమలు చేశామని, బ్యారేజీల నిర్మాణం, వైఫల్యం, అంచనాల సవరణతో తమకెలాంటి ప్రత్యక్ష సంబంధాల్లేవని వారు వివరించినట్లు తెలిసింది. ఇక కమిషన్‌కు నివేదించిన అంశాలను అఫిడవిట్ల రూపంలో వారంలోగా సమర్పించాలని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనల తయారీలో నిమగ్నమై ఉండడంతో ఆయనకు ఆగస్టు 5వరకు గడువు ఇచ్చారు. కాగా, విచారణకు పూర్తి సహకారం అందిస్తామని ఐఏ ఎస్‌లు, మాజీ ఐఏఎసలు స్పష్టం చేశారు.

# ఎవర్నీ వదలం




భూమి, గనులు, అటవీ సంపదపై శ్వేతపత్రాలు విడుదల చేశారు. ఆయా అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆయన ఏం చెప్పారంటే..

**ఇది కేవలం కేస్ స్టడీనే**

గత ప్రభుత్వం పంచభూతాలను సైతం మింగేసింది. పెద్ద ఎత్తున భూకుంభకోణం జరిగింది. ఖనిజ సంపద, అడవులను ఇష్టానుసారం ధ్వంసం చేశారు. మాకు అందిన రికార్డుల ప్రకారం కంటే ఎక్కువగానే దోపిడీ జరిగింది. విశాఖ, ఒంగోలు, చిత్తూరు, తిరుపతిలో జరిగిన సహజ వనరుల దోపిడీ ఒక కేస్‌స్టడీ మాత్రమే. ఇళ్ల స్థలాల పేరిట అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు.

**భూముల్లో 35 వేల కోట్ల దోపిడీ**

వైసీపీ నేతలు ముందుగానే భూములు గుర్తించి, వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆ తర్వాత రెండింతలు ధరకు ప్రభుత్వానికి విక్రయించారు. ఐదేళ్ల పాటు ప్రజాస్వామ్యానికి గంతలు కట్టారు. ఐదేళ్ల జగన్ పాలనలో 35,576 కోట్ల నష్టం జరిగింది. మా దగ్గర ఉన్న సమాచారం ఆధారంగానే ఈ లెక్క చెబుతున్నాం. ఇదింకా చాలా ఎక్కువే ఉంటుంది. మా అంచనా ప్రకారం 1.75 లక్షల ఎకరాల భూమిని దోచుకుతిన్నారు. తిరుపతి పరిధిలో నిషేధ భూముల జాబితా నుంచి అడ్డగోలుగా భూములను తొలగించి వైసీపీ నేతలకు కట్టబెట్టారు. ఆ భూముల విలువ 270 కోట్లపైనే. తిరుచానూరులో 4.5 ఎకరాల కాలువ పోరంబోకు, మంగళంలో 27.14 ఎకరాల ప్రభుత్వ భూమి, దామినీడులో 3.32 ఎకరాల కుంటపోరంబోకు, సూరప్పకాశంలో 12.69 ఎకరాల సీలింగ్ భూమి, కోట్రమంగళంలో 15.28 ఎకరాల భూమి, దుర్గసముద్రంలో 7.98 ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా 22(ఏ) నుంచి తొలగించి కట్టబెట్టారు.

**10 వేల ఎకరాల పేదల అసైన్డ్ భూమి...**

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు పేదలనే బలి తీసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూముల్లో 10 వేల ఎకరాలను బలవంతంగా లాక్కున్నారు. ఇళ్ల స్థలాలకు భూములు సేకరిస్తున్నారని తెలిసి వైసీపీ నేతలు కారుచౌకగా భూములు దక్కించుకున్నారు. వాటిని రెండు, మూడు రెట్ల అధిక ధరలకు తిరిగి ప్రభుత్వానికి విక్రయించారు. అసైన్డ్, అవ, పోరంబోకు భూములను కూడా లాక్కున్నారు. అనర్హులకు ఇంటి స్థలాలు ఇచ్చారు.

**వైసీపీ ఆఫీసులకు 300 కోట్ల భూములు**

జీవో 340 ప్రకారం వైసీపీ ఆఫీసుల నిర్మాణం కోసం 300 కోట్ల విలువైన 40.78 ఎకరాల భూమిని కేటాయించారు. నిబంధనలను, ఇతర మార్గదర్శకాలను ఉల్లంఘించి 26 జిల్లాల్లో కేటాయింపులు చేశారు. అనుమతులు తీసుకోకుండా ఆఫీసుల నిర్మాణం చేపట్టారు.

**అనర్హులకు 1300 కోట్ల 'అసైన్డ్'**

అసైన్డ్ భూముల కేటాయింపులో వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారు. ఏమాత్రం అర్హత లేని తమ కేడర్ 8,086 మందికి 13,081 ఎకరాల భూమి ఇప్పించారు. ఆ భూమి విలువ 1300 కోట్లపైమాటే. కడప జిల్లాలో 3,357 మందికి 5,796 ఎకరాలు, కర్నూలులో 856 మందికి 1145 ఎకరాలు, అనంతపురంలో 3,471 మందికి 5,554 ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 84 మందికి 103.15 ఎకరాలు, నంద్యాలలో 318 మందికి 483 ఎకరాల చొప్పున వైసీపీ కేడర్‌కు భూములు కట్టబెట్టారు.

**40 వేల ఎకరాల 'అసైన్డ్' దోపిడీ**

వైసీపీ నేతలు చట్టాన్ని మార్చి, పేదల నుంచి 40 వేల ఎకరాల అసైన్డ్ భూములు తీసుకున్నారు. చట్టం వస్తే ఏ భూములకు హక్కులు వస్తాయో ముందుగా గుర్తించి ఆ భూముల రైతులతో జీపీఏ ద్వారా కొన్నారు. ఆ తర్వాత అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఆ భూములను 22(ఏ) నుంచి తొలగించి హస్తగతం చేసుకున్నారు. పీఓటీ చట్టం లక్ష్యాలను నీరుగార్చారు.

**టైటిల్ చట్టంతో కుట్ర**

నీతి ఆయోగ్ సిఫారసులకు విరుద్ధంగా జగన్ సర్కారు టైటిల్ చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టాన్ని ఉపయోగించి ప్రజల భూములను వైసీపీ నేతలు దోచుకోవాలన్నదే అసలైన ప్లాన్. ఈ చట్టంతో ప్రజల ఆస్తులను ప్రమాదంలో పడేసే ప్రయత్నం చేశారు. జగన్ ప్రభుత్వంలో ఆయన పత్రిక సాక్షిలో పనిచేసిన వారిని సలహాదారులుగా పెట్టుకున్నారు. టైటి ల్ చట్టం వస్తే సాక్షిలో పనిచేసిన వారినే కీలక స్థానాల్లో నియమించేవారు. సివిల్ కోర్టుల ప్రమేయం కూడా తీసేశారు. కాబట్టి ఈ ప్రజాకంతక చట్టాన్ని మేం రద్దుచేశాం.

# ఓటమిని ఎదుర్కోవడం చాలా కష్టం!

ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీని ఆయన ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాక్షస పాలన అంతం చేయడానికి ప్రజలు ఎంతో నిశ్శబ్దంగా, క్రమశిక్షణగా చేసిన ఓటు పోరాటం గొప్పదన్నారు. సుదూర ప్రాంతాల నుంచి ఎంతో డబ్బు వెచ్చించి మరీ రాష్ట్రానికి వచ్చి ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారని కొనియాడారు. ఆ ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా గౌరవించాలని.. ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లేలా పని చేయాలని కోరారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో పాటు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని.. మనమంతా సమష్టిగా పని చేసి వారికి ఉజ్వల భవిష్యత్ ఇవ్వాలని పిలుపిచ్చారు. 'గత వైసీపీ పాలనలో ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. రోడ్డు మీదకు రావాలంటే భయం. అభిప్రాయం తెలియజేయాలంటే భయం. కనీసం సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక పోస్టు పెట్టాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. బూతులు, బెదిరింపులు, కేసులు, వ్యక్తిగత దూషణలు గత ప్రభుత్వంలో నిత్యకృత్యమయ్యాయి. సాక్షా త్తూ ప్రజల చేత ఎన్నికైన ఎంపీని బంధించి భౌతికంగా హింసించిన తీరు అందరికీ తెలిసిందే. నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబును 54 రోజుల పాటు జైల్లో పెట్టించారు' అని గుర్తుచేశారు. గత ప్రభుత్వ దాష్టీకాలను బలంగా ఎదురొడ్డి నిలిచింది ఒక్క జనసేన మాత్రమేనన్నారు. తప్పు జరిగిన ప్రతి చోటా జనసైనికులు, వీర మహిళలు రోడ్ల మీదకు వచ్చి పోరాడిన తీరు ఐదు కోట్ల మంది ప్రజలకు బలమైందని తెలిపారు. జనసేన పోటీ చేయని చోట కూడా బలంగా నిలబడి కూటమి ప్రభుత్వం రావడానికి అన్ని విధాలా సహకరించారని వారిని అభినందించారు. పవన్ ఇంకా ఏమన్నారంటే..

**అంబానీ ఇంటా 100% స్ట్రైక్ రేటు..**

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో జనసేన పోటీచేసిన ప్రతి చోటా గెలవడంపై సర్వత్రా చర్చ నడుస్తోంది. మనం తీసుకున్న 21 అసెంబ్లీ సీట్లు 175లో తక్కువే కావచ్చు. కానీ కూటమి 164 చోట్ల విజయ దుందుభి మోగించడంలో ఆ 21 సీట్లే వెన్నెముక అయ్యాయి. ఈ గెలుపు రాష్ట్ర రాజకీయాలను సమూలంగా మార్చగలిగింది. భారతదేశ రాజకీయ చరిత్రలో రాజకీయ నిపుణులకు, రాజనీతి శాస్త్ర విభాగంలో ఒక కేస్ స్టడీ అయింది. జాతీయ స్థాయిలో నేను ఎక్కడకు వెళ్లినా నన్ను అమితంగా గౌరవించడానికి ఈ విజయం ఎంతో దోహదపడుతోంది. ఇటీవల ముఖేశ్ అంబానీ కుమారుడి వివాహానికి ముంబై వెళ్లిన సమయంలోనూ అక్కడి అతిథులు జనసేన 100 శాతం స్ట్రైక్ రేట్‌ను ప్రస్తావించి.. ఇదెలా సాధ్యమని అడగడం గొప్పగా అనిపించింది. గెలిచినవారికి కూడా ఊహించని మెజారిటీలు వచ్చాయి. ఇది ఐదు కోట్ల మంది ఆంధ్రులు మన మీద పెట్టుకున్న నమ్మకమని గుర్తించాలి. మన బలం 7 శాతం నుంచి 20 శాతానికి పెరిగినట్లు సర్వేలు చెబుతున్నాయి.



**ఇంత అడ్డగోలు వ్యయమా?**

గత ప్రభుత్వంలో పెట్టిన అడ్డగోలు ఖర్చులు, వినియోగం చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. ఇవి చూశాక కార్యాలయంలో ఫర్నీచర్ కూడా కొనుగోలు చేయవద్దని సొంత ఫర్నిచర్‌నే వాడుతున్నాను. ప్రజాధనాన్ని రూపాయి కూడా అనవసరంగా వృథా చేయకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాను. రూ.200 కోట్లు ఖర్చు పెడితే ఎంతో మందికి ప్రయోజనం చేకూర్చే ఎన్నో పథకాలను గత పాలకులు వదిలేశారు. రూ.600 కోట్లు ఖర్చు చేసి రుషికొండ ప్యాలెస ఎందుకు కట్టారో తెలియదు. ప్రజాధనం వినియోగంలో జాగ్రత్త వహించాలి. చిన్నపాటి కుర్చీ ఉంటే దానిలో కూర్చునే పాలన సాగిద్దాం. పౌరసరఫరాల మంత్రిగా నాదెండ్ల మనోహర్ తనిఖీలు చేస్తుంటే పేదలకు వెళ్లే బియ్యాన్ని ఎలా తరలించేస్తున్నారో, అదెంత మాఫియానో ప్రజలకు తేటతెల్లమైంది.

## బీసీ కుల గణనకు ఎంత సమయం పడుతుంది?


స్పందిస్తూ, స్థానిక సంస్థల్లో ఇప్పటిదాకా అమలు చేసిన రూల్ ఆఫ్ రిజర్వేషన్లకు సంబంధించి, గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాలకు సంబంధించి సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా సందేహాలు వస్తే మాజీ మంత్రి జానారెడ్డితో పాటు పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వొకేట్ జనరల్‌తో చర్చించాలని సూచించారు. మిగతా రాష్ట్రాలు రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న విషయాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. త్వరగా ఆయా అంశాలపై నివేదిక రూపొందిస్తే శాసనసభ సమావేశాలకు ముందే మరోసారి సమావేశమై ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకుందామని సీఎం వెల్లడించారు.

## 'అంగన్‌వాడీ'తో పిల్లల భవితకు పునాది: సీతక్క

చేర్పించి వారికి విద్య నేర్పించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలో పిల్లలకు ఆట వస్తువులు, పౌష్టికాహారంతో పాటు యూనిఫాం అందజేస్తోందని తెలిపారు. పేద పిల్లలకు పౌష్టికాహారం, విద్య, భద్రత ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులోని ఎర్రిగట్టమ్మ గుడి వద్ద ఎకో పార్క్‌లో మంత్రి సీతక్క మొక్కలు నాటారు. వన మహోత్సవం లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మేడారం వన దేవతలను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల చేత విరివిగా మొక్కలు నాటిస్తామన్నారు. 'మొక్కలతో మొక్కులు చెల్లిస్తాం' అనే నినాదంతో పని చేస్తామని తెలిపారు.

## రుణమాఫీ మార్గదర్శకాలు వడపోతకోసమేనా?

**విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యం.. సీఎం క్షమాపణ చెప్పాలి: హరీశ్‌రావు**



హైదరాబాద్, జూలై 15 : రుణమాఫీ పథకం అమలుకు ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు చూస్తే, రైతుల వడపోతలపైనే దృష్టి పెట్టినట్లు కనబడుతోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్నికలప్పుడు ఒక మాట, అధికారం చేపట్టాక మరోమాట.. చెప్పేదొకటి, చేసేదొకటి అనే పద్ధతి చెయ్యి గుర్తు పార్టీకి అలవాటుగా మారిందని సోమవారం 'ఎక్స్' వేదికగా విమర్శించారు. 2018 డిసెంబర్ 12వ తేదీకి ముందు అప్పులున్న రైతులకు వర్తించదనే నిబంధన పెట్టడం సరికాదని, ఆహార భద్రత కార్డు, పీఎం కిసాన్ పథకం ప్రామాణికమని ప్రకటించడంతో లక్షలాది మంది రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్లయిందని పేర్కొన్నారు. హైదరాబాద్ చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని హరీశ్ మరో ట్వీట్‌లో తెలిపారు.



## డీకే శివకుమార్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

**అక్రమ ఆస్తుల కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్.. దానికి అనుబంధంగా ఈడీ సమన్లు**

**వీటిపై గతంలో కర్ణాటక హైకోర్టుకు డీకే.. సమన్ల రద్దుకు నిరాకరించిన ధర్మాసనం**

**హైకోర్టు నిర్ణయంలో జోక్యానికి.. సుప్రీంకోర్టు నో.. పిటిషన్ కొట్టివేత**

బెంగళూరు, జూలై 15 : అక్రమ ఆస్తుల వ్యవహారంలో సీబీఐ ఎఫ్ఐఆర్‌ను సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. దీంతో డీకే శివకుమార్ కేసులను ఎదుర్కొనక తప్పని పరిస్థితి ఏర్పడింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌కు అనుబంధంగా ఈడీ జారీ చేసిన సమన్లను ప్రశ్నిస్తూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. కానీ ఆ సమన్లను రద్దు చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. దీంతో డీకే శివకుమార్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం.. ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు విషయంలో జోక్యం చేసుకోబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. డీకే శివకుమార్‌ను విచారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2019 సెప్టెంబరు 25న అనుమతులు ఇచ్చింది. అందుకు అనుగుణంగానే ఆయనపై 2020 అక్టోబరు 3న సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

# అంబేద్కర్ స్టేడియంలో జరుగున్న అక్రమాలపై విచారణ చేయండి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్:అంబేద్కర్ స్టేడియంలో, జిల్లా యువజన, క్రీడా శాఖలో జరుగుతున్న అక్రమాలు, అక్కడ పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, స్టేడియంలో కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఎలాంటి రుసుము చెల్లించకుండా అంబేద్కర్ స్టేడియంలో కోచింగ్ నిర్వాహకులు కోచింగ్ ఇస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ చేయగలరు. వీటన్నింటికి అండగా ఉంటున్న డీవైఎస్వో శ్రీకాంత్ రెడ్డిని తొలగించగలరని డిమాండ్ చేస్తూ అడిషనల్ కలెక్టర్ గారికిఫిర్యాదు చేయడం జరిగింది.సోమవారం రోజు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్ నిర్వాహకులు నిరుద్యోగుల నుండి వేలాది రూపాయలు ఫీజులు తీసుకుని స్టేడియానికి రూపాయి చెల్లించకుండా అంబేద్కర్ స్టేడియంలో గేమ్స్, ఇతర వ్యాయామ కార్యక్రమాలు చేపిస్తున్నారు. ఇది పూర్తిగా డీవైఎస్ వో కనుసన్నల్లోనే నడుస్తున్నదని ఆరోపించారు. కోచింగ్ సెంటర్ల యజమానులు, డీవైఎస్ వో శ్రీకాంత్ రెడ్డి మధ్య ఒప్పందం ద్వారానే నడుస్తుందని అనుమానాలు వస్తున్నాయి అన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా యువజన, క్రీడా శాఖ పరిధిలో అంబేద్కర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్ లో ఉన్నాయి. స్విమ్మింగ్ పూల్కు ఎండాకాలంలో శిక్షణ ద్వారా నిధులు వస్తుంటాయి. స్టేడియానికి అక్రమంగా వచ్చిన వెంకటస్వామి డీవైఎస్వలకు తొత్తుగా మారి ఇంటి పనులు చేస్తూ మరో పక్క స్టేడియంలో ప్రైవేట్ కోచింగ్ కోచ్ ల నుంచి నెల నెలా డబ్బులు తీసుకుం టున్నాడనే ఆరోపణలు ఉన్నపటికీ ఎంక్వయిరీ చేయకుండా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు .స్విమ్మింగ్ పూల్లో చెల్లించిన ఫీజుల రసీదు ఇవ్వడం లేదని విమర్శించారు. స్విమ్మింగ్ పూల్ లో పని చేస్తున్న కోచ్ లు ఒతర్ అధికారులు సమ్మర్ క్యాంపుకు స్విమ్మింగ్ కు వచ్చే వారి నుంచి ఫీజులు వసూల్ చేసినప్పటికీ రశీదులు,



ఐడీ కార్డులు అందజేయలేదు. డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేస్తే 28 మంది నుండి డబ్బులు ఇవ్వలేదని తెలిసినా స్విమ్మింగ్పూల్ కోచ్ ల పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. స్టేడియం మాజీ డీవైఎస్వి రాజ్ కుమార్ అక్రమ పద్ధతిలో వారి కుటుంబ సభ్యులను పెట్టుకొన్నాడు వారి తమ్ముడు చంద్రశేఖర్, వాళ్ల బావమరిది వేణుగోపాల్, మరొకరు వెంకటస్వామి, ఇతని కొడుకు అనిల్ కుమార్లుబి. వెంకటేష్ స్వామి, బి. అనిల్ కుమార్, కె. చంద్రశేఖర్, వేణుగోపాల్, టి సుధాకర్ల పై ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము వీరందరు ఒకే కుటుంబానికి చెందినవారు. నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు పద్ధతిలో నియామకమయ్యారు. ఇప్పటికైనా అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే బద్రీనేత, విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ సూర్య కిరణ్ పాల్గొన్నారు.



## అమ్మ మాట అంగన్వాడి భాట కార్యక్రమం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండల మున్సిపల్ పరిధిలో గల అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలు అంగన్వాడికి పంపించాలని వీధులలో ర్యాలీగా వెళుతూ సమాచారం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం వి రాజి రెడ్డి, పీఈటి కృష్ణ, జెసిడిఎస్ సూపర్వైజర్లు టి రమాదేవి, పి రేణుక, వారితో పాటు వార్డ్ ఆఫీసర్లు సాగర్ సాయి కృష్ణ, ఏడబ్ల్యుటిఎస్ మల్లీశ్వరి, రజిత, లలిత, భాగ్యలక్ష్మి, కోమల, సుజాత, స్వరూప, రాజ సులోచన తదితరులు హాజరయ్యారు వీరితోపాటు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జన సముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్:హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజు రాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శిరీష మామయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే నియోజకవర్గంలోని జమ్మి కుంట మండలంలో పలు గ్రామాలలో ఇటీవల వివిధ కారణలతో మృతి చెందిన కుటుం బాలను పరామర్శించిన హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట టూరిజం మాజీ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ,బండ శ్రీనివాస్ ,మాజీ ఎంపీపీలు సరిగోముల పావని వెంకటేష్ ,రాణి సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇంద్రసేనా రెడ్డి ,మాజీ ఎంపీటీసీ లు మాజీ సర్పంచ్ లు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్త తదితరులు ఉన్నారు.

## కరెంట్ షాక్ తో గేదె మృతి



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 15 జులై 15 రోజు కరెంట్ షాక్ తో బర్రె మృతి వెలుగులోకి వచ్చింది మహబూబాబాద్ జిల్లా ఈదుల పూస పెల్లి గ్రామంలో 13 7 20 24 రోజు సాయంత్రం గాలివర్ష ప్రభావం వలన ఈదుల పూసపెల్లి శివారి యందు వీరన్న ల్యాండ్ వద్ద కరెంటు తీగలు తెగి కింద పడడం వలన ఉదయం అనగా 14 7 20 24న బర్లు మేతకు వెళ్లిన క్రమంలో ఒక బర్రె గడ్డి మేసుకుంటూ ఆ తీగలను తాకడం వలన పాలిచ్చే బర్రె చనిపోవడం జరిగినది సుమారుగా గేద విలువ 70000 ఉంటుందని ఆవేదన వెళ్ళబుచ్చారు బర్రె యజమాని షేక్ అబ్దుల్లా ఆ బర్రె చనిపోవడం చూసి మిగతా గేదలను దూరంగా కొట్టి మిగిలిన వాటిని దుక్కించుచున్నాడు కావున ప్రభుత్వం వారు అదే విధంగా కరెంటు డిపార్మెంట్ వారు వెంటనే స్పందించి ఆర్థికంగా చితికిన అబ్దుల్లా కి నష్టపరిహారం వెంటనే ఇప్పించాలని కరెంట్ డిపార్మెంట్ వాళ్ళని కోరుకుంటున్నాడు

## ఎల్కతుర్తి మండలం కేశవపూర్ గ్రామంలో అమ్మ మాట అంగన్ వాడి బాట.

జనసముద్రం న్యూస్, జులై15:రెండున్నరేళ్ల దాటినా పిల్లలందర్నీ అంగన్ వాడి లో చేర్పించేలా తల్లి తండ్రులకు అవగాహన కల్పించడం,పేద పిల్లలకు కూడా ప్రయివేట్ తరహా లోనే ఫ్రీ స్కూల్ విద్య అందించడం కోసమే,ఆంగన్ వాడి సెంటర్లలో పిల్లలతో సామూహిక అక్షర అబ్యాసం చేస్తూ చిన్నారుల తల్లి తండ్రులు,నానమ్మ తాతయ్యలు,అమ్మమ మరియు బంధువులను ముఖ్య అతిధులుగా పిలిచి బోధన విధానం ను పుర్వ ప్రాథమిక విద్యపై అవగాహనా కల్పిస్తాము పిల్లలను ప్రతి రోజు అంగన్ వాడి కి పంపిస్తున్న తల్లి తండ్రులకు బహుమతులు కూడా అందాజెస్తాము,అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో బాగాగంగా ఈ రోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కేశవపూర్ గ్రామంలో తల్లి తండ్రులకు అవగాహన కల్పించే విధంగా ప్రచారం చేయసాగారు, అంగన్వాడీ సెంటర్ 2 ఇనుగాల వసంత అంది అందని పోష్టికాహారం బాధపడుతున్న పిల్లకు మంచి బోజనం తో పాటు గుడ్డు ఎన్నో పోషక విలువతో కూడినటువంటి బాలామృతం పిల్లకు అందిచడం జరుగుతుంది,పిల్లలు మాసికంగా ఆనందంగా ఉంచడం కోసం ఆటలు,పాటల తో పిల్లలను సరదాగా ఆడించడం, తోటి పిల్లలతో ఆడుకోవటం వలన పిల్లలు మానసికంగా ఎంతో సంతోషంగా ఉంటారు, రెండు న్నర యేండ్ల వయసు నుడి ఐదు సంవత్సరాల వయసు ఉన్న పిల్లల వరకు ఆకర్షనీతులయె విధంగా అంగన్ వాడి లో కార్యక్రమాలు చేపట్టనున్నాము,గర్భిణీలు,బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పోష్టిక ఆహారాన్ని అంగన్ వాడి కేంద్రం వచ్చి తీసుకొవాలి అని




చెప్పారు,అమ్మ మాట అవగన్వాడీ బాట షెడ్యూల్ లో భాగంగా సోమవారం కేశాపూర్ గ్రామం లో పాఠశాల సిబ్బంది తో ర్యాలీ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ 2 ఇనుగాల వసంత,స్కూల్ హెడ్ మాస్టర్ రాజు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డి డి,ఎ టి డి ఓ లతో పాటు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులను సస్పెండ్ చేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 15 ఐటీడీఏ ద్వారా వచ్చిన భూములను గిరిజనులకు కేటాయించాలి ఐ టి డి ఎ పి ఓ చిత్ర మిశ్రా ను కోరిన తేజావత్ వాసు నాయక్‌లి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ రమేష్ నాయక్‌లి లంబాడి హక్కుల పోరాట సమితిలి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్ ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో పి ఓ చిత్ర మిశ్రా ను కలిసి మహబూబాబాద్ జిల్లాలో గిరిజన అభివృద్ధి సంక్షేమ శాఖ లో ఉన్నటువంటి సమస్యలు పి ఓ దృష్టికి తీసుకెళ్లి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నా డి డి, ఎ టి డి ఓ లతో పాటు ఉద్యోగులను సస్పెండ్ చేయాలని కోరిన వాసు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా ఈ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ జిల్లా కార్యాలయంలో జిల్లా అధికారి 2సంవత్సరాలనుండి హాస్టల్ వర్కర్ ను తన కార్ డ్రైవర్ గా వాడుకుని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశాడు. గూడూరు మండలం ఊట్ల మట్టేవాడ హాస్టల్ లో పిల్లలకు పెట్టే బియాన్ని అమ్ముకుంటే స్థానిక గ్రామస్తులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే దారం శ్రీను అనే డిప్యూటీ వార్డెన్ పై కేసు అయి జైలుకు వెళ్తే అతని పై చర్యలు తీసుకోకుండా అతని వద్ద మాములు తీసుకున్నాడు. పొగళ్ల పల్లి హెడ్మాస్టర్ ఈసం నారాయణ తప్ప తాగి పాఠశాలకు వస్తే స్థానికులు అతనిపై డి డి కు కంప్లైంట్ ఇస్తే అతనిపై చర్యలు తీసుకోకుండా అతను మామూలు ఇస్తే వదిలి వేశాడు.జిల్లాలో ఉన్నటువంటి అన్ని హాస్టల్లో కొంతమంది ఏజెంట్లను నియమించుకుని వారి వద్ద నుండి డైట్ బిల్లు వచ్చే ముందు 20 శాతం డబ్బులు కమిషన్ల రూపంలో తీసుకుంటున్నాడు హాస్టల్లపై ఎటువంటి పర్యవేక్షణ చేయకుండా హాస్టల్ వార్డెన్ హెడ్మాస్టర్లు పడేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి ఆశ్రమ పాఠశాలలో చదువుకుని పేద పిల్లల నోరు కొట్టి తన కడుపులు నింపుకుంటున్నారు. అదేవిధంగా దాదాపు పది సంవత్సరాల పాటు ఎటువంటి స్థాన చలనం లేకుండా మర్రిచెట్టుల పాతుకుపోయిన అవినీతి ఉద్యోగి అయిన సోమని గత సంవత్సరం దసరా పండుగ సెలవు రోజు స్పెషల్ హాస్టల్లో వస్తువులను గ్యాస్ ను వాడుకొని విందు భోజనాలు చేసుకుని ఆ సాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే అతనిపై చర్యలు తీసుకోకుండా తన అనుచరుడు కాబట్టి వదిలేశాడు మరియు ఎస్టీలకు వచ్చే కార్పొరేషన్ నిధులు గాని అదేవిధంగా ఈ ఎస్ ఎస్ స్కీం సీఎం ఎస్ టి ఈ ఐ స్కీం వాటిలో కూడా అర్హత లేని వారికి లోన్లు ఇవ్వడం జరిగింది వారిచే డబ్బులకు కక్కుతి పడి తన ఆదాయానికి మించిన ఆస్తిని సంపాదించుకోవడం జరిగింది. మాడ డిపార్మెంట్ నుండి వచ్చిన ఉద్యోగి ఎటువంటి ఇంక్రిమెంట్ లేకుండా పది సంవత్సరాలపాటు మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో పనిచేస్తూ మిగతా ఉద్యోగులపై హుకుం జారీ చేస్తున్నాడు. ఇతనికి జిల్లా అధికారి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నాడు. ఈ విధంగా ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నాడు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని అప్పటి జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను కోరిన కూడా ఫలితం లేకపోయింది. ఈ సోమాని అనే ఉద్యోగిపై



హైకోర్టులో కేసు పెండింగ్లో ఉండి కూడా జిల్లా అధికారి అతనికి సర్వ అధికారాలు ఇచ్చి అవినీతి అక్రమాలకు పాల్పడటానికి సహాయ సహకారాలు అందిస్తున్నాడు. ఇకనైనా పి ఓ దీనిపై స్పందించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.ఐటీడీఏ ద్వారా వచ్చిన భూములను గిరిజనులకు కేటాయించాలి మహబూ బాబాద్ మండలం వీఎస్ లక్ష్మీపురం గ్రామం హజారియా తండా కు చెందిన లంబాడి కుటుంబాలకు 2008వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద వి ఎస్ లక్ష్మీపురం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 260 లో ఎ 3.22 గుంటలు, 345/ఎ లో 6 ఎకరాల భూమిని ఎకరం 60000 చొప్పున మొత్తం తొమ్మిది 9.22 ఎకరాలకు ఐదు లక్షల 73 వేల రూపాయలు చెల్లించి పేద గిరిజన రైతులకు రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది కానీ భూమి అమ్మిన రైతులు తన అంగ బలం రాజకీయ బలం ఆర్థిక బలాన్ని ఉపయోగించి మాజీ ప్రజా ప్రతినిధుల అండదండలతోటి ఆ భూమిని గిరిజన పేద లంబాడి రైతులకు అప్ప చెప్పకుండా అతనే సాగు చేసుకుంటున్నాడు ఈ విషయంపై గత పది సంవత్సరాల పాటు జిల్లా కార్యాలయం, ఐటీడీఏ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు అవినీతికి పాల్పడి వారిచే డబ్బులు తీసుకుంటూ మమ్ములను మోసం చేస్తున్నారు మా భూముల పై మేము పోతే మాపైన క్రిమినల్ కేసులు నమోదు చేపిస్తున్నారు. మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు కావున పి ఓ దీనిపై స్పందించి వెంటనే ఐటీడీఏ ద్వారా గిరిజన కుటుంబాలకు కేటాయించిన భూములను గిరిజన లంబాడి కుటుంబాలకు స్వాధీన పరచాలని కోరగా పి ఓ సానుకూలం గాస్పందించారు ఈ కార్యక్రమంలో హాథిరాం నాయక్, భూ బాధితులు పాల్గొన్నారు





## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి నాయకులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్:

హుజురాబాద్ పట్టణ బీజేపీ 25వ బూత్ అధ్యక్షులు చత్తర్ సింగ్ వదిన మీనా కౌర్ నిన్న గుండెపోటుతో మరణించారు. మరియు మున్సిపల్ రిటైర్డ్ ఉద్యోగి రొంటాల వైకుంఠం అనారోగ్యంతో మృతి చెందారు. బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు, పట్టణ ఉపాధ్యక్షులు పోతుల సంజీవ్, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు గంట సంపత్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బొరగాల సారయ్య, శక్తి కేంద్ర ఇన్చార్జ్ కొలిపాక వెంకటేష్ తదితరులు వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు.



## ఆటోమేటిక్ ఆన్ అండ్ ఆఫ్ సెన్సార్ బేసెడ్ పవర్ సేవర్ మోడ్ డివైజ్ సిస్టమ్ ప్రాజెక్టు" ఓపెనింగ్ చేసిన మున్సిపల్ చైర్మన్.

చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ జూలై 15చౌటుప్పల పట్టణ మున్సిపల్ వ్యాప్తంగా 20.వార్డులలో ఆటోమేటిక్ ఆన్ అండ్ ఆఫ్ సెన్సార్ బేసెడ్ పవర్ సేవర్ మోడ్ డివైజ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరిగినది. తెలంగాణ రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా చౌటుప్పల పట్టణంలో ఏర్పాటు చేసి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది.నీటి సౌకర్యం కోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన క్షణంలో మొబైల్ ఆన్ లైన్ ఆప్ ద్వారా తెలుసుకొని ప్రాబ్లమ్స్ సాల్వ్ చేసుకునే విధంగా అందుబాటులోకి తీసుకురావడం జరిగినది. మ్యాన్ పవర్ తగ్గించుకొని ప్రజలందరికీ నీటి సమస్యను తీర్చడానికి సులభతరం అవుతుంది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, డి ఈ రాములు,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఏమ్ డి బాబా షరీఫ్, దండ అరుణ్ కుమార్, బొడిగె బాలకృష్ణ,నాయకులు కానుగుల వెంకటయ్య, ఏమ్ డి యేజాస్, ఏమ్ డి చోటెబాయ్, రాఘవేంద్ర ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ సూపర్డెంట్ పొల్లూరి దూడయ్య గౌడ్ పరామర్శించిన చీకటి వేలాద్రి గౌడ్,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 15 కేసముద్రం మండలం పట్టణ కేంద్రంలోని చంద్రమౌళి తోట లో సోమవారం మండల ప్రజా పరిషత్ రిటైర్డ్ సూపర్డెంట్ కౌండిన్య గౌడ సంక్షేమ సంఘంలో ఫౌండర్స్ లో ఒకరైన పొల్లూరు దూడయ్య ప్రమాదవశాత్తు కాలుజారి పడటంతో నడుముతొంటి విరిగిన విషయం తెలియగానే గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండారు రాజు గౌడ్, ఫౌండేషన్ సభ్యులు గండి వీరేందర్ గౌడ్, గోపాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు...

# మాంసం దుకాణాల ఇష్టారాజ్యం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 15 మహబూబాబాద్ పట్టణం లో మాంసం విక్రయాలను ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. కొన్ని దుకాణాల్లో మృత, మృతజీవాల మాంసాన్ని అమ్మతుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. దుకాణాల నిర్వహణలో నాణ్యతాప్రమాణాలపై దృష్టి సారించాల్సిన అధికారులు వాటి వైపు కన్నెత్తి చూస్తున్న దాఖలాలు లేవు. పొట్టేలు, మేకపోతు తదితర జీవాల మాంసం కొందరు దుకాణదారులు ఫ్రిజ్‌ల్లో పెట్టి రెండు, మూడు రోజులు విక్రయిస్తుండడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా ఇలాంటి మాంసాన్ని కొన్ని హెూటళ్లకు తక్కువ ధరకే ఇస్తుండడంతో వారు కర్రీ, బిర్యానీ వంటకాల్లో మసాలాతో కలిపి వండివార్చుతున్నారు. వాటిని ఆరగించిన భోజనప్రియులు రోగాలను కొనితెచ్చుకుంటున్న సందర్భాలు లేకపోలేదు. కొన్నిప్రాంతాల్లో చనిపోతున్న కోళ్ల మాంసా న్ని అమ్మకాలు జరుపుతున్నారు.

## అటకెక్కిన తనిఖీలు...

నిబంధనల ప్రకారం మాంసం దుకాణదారులు మేకలను, గొర్రెలను, తదితర జీవాలను కొనేటప్పుడు సంబంధిత అధికారి జంతువు ఆరోగ్యంగా ఉందా, లేదా అని పరిశీలించి ముద్ర వేయాలి. మున్సిపాలిటీలో పశువుల వైద్యులు, పల్లెల్లో పంచాయతీ సిబ్బంది తనిఖీ చేయాలి. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనిఖీలు అటకెక్కాయి. నాసిరకం మాంసం విక్రయాలు అరికట్టాల్సిన ఆహార భద్రత నియంత్రణ అధికారులు కనీస తనిఖీలు కూడా చేయలేని దుస్థితి నెలకొంది. ఇకనైనా సంబంధిత అధికారులతో పాటు స్థానిక అధికారులు మాంసం విక్రయాలు, దుకాణాల నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



## కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక అభినందన తెలిపిన ఎల్కతుర్తి గౌడ సంఘం నాయకులు

ఎల్కతుర్తి జులై 15 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలంలోని కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకు) విజయవంతంగా ప్రారంభించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎల్కతుర్తి గౌడ సంఘం పెద్దలు, సభ్యులు.. మంత్రికి సన్మానించడం జరిగింది ఎల్కతుర్తి గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేత.. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గోడిశాల కుమారస్వామి ఉపాధ్యక్షులు గొడిశాల రాజేష్ గౌడ్ శ్రీపతి సదానందం గౌడ్ సుమన్ గౌడ్ కుమారస్వామి గౌడ్ కొత్తకొండ కుమారస్వామి గౌడ్ మొగిలి గౌడ్ బుర్ర రవి గౌడ్ విక్రమ్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్ రాజన్న గౌడ్ నరేష్ గౌడ్ వినయ్ గౌడ్ ప్రదీప్ గౌడ్ సాంబరాజు గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## పీర్ల పండుగ సందర్భంగా దట్టి సమర్పించిన పిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించబడుతున్న (మొహర్రం) పీర్ల పండుగను కుల మతాలకు అతీతంగా జరుపుకోవడం ఆనవాయితీగా ఉంది.పండుగ సందర్భంగా సమద్ చౌరస్తాలో కలిగి ఉన్న పాష ఆశుర్ ఖానా లో నిలబెట్టిన ఖాసిం దూలే పిరానే పీర్ కు భక్తి శ్రద్ధలతో పీసీసీ డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ పూలసేరా దట్టిని సమర్పించారు.ఈ సంద ర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భువనగిరి ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరారు.ఆయనతో పాటు ముస్లిం కౌన్సిలర్ మొహమ్మద్ సలావుద్దీన్,నాయకులు జలీల్ తో పాటు ఆశూర్ ఖానా ముతవల్లి ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలోని ఏఆర్ గార్డెన్స్ లో ఆదివారం రోజున పట్టణ కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ అధ్యాపకులు కీ.శే.కోకల బిక్షపతి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.వారితోపాటు భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది.

# రైతు భరోసా సమావేశం పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 15 సోమవారం ఉదయం హన్మకొండ కలెక్టరేట్లో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, రైతులు, వ్యవసాయ, సహకార శాఖ, సంబధిత వారితో లిరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కొండ సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలులతో కలిసి నిర్వహించారు,ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ రామచంద్రనాయక్, పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు,ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన రైతులు రైతు భరోసా పథకం గురించి మాట్లాడారు, కురవి మండలం, గ్రామంకు చెందిన రైతు మేక వెంకట్ రెడ్డి,మాట్లాడుతూ, రైతు భరోసా పథకంలో భాగంగా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం కల్పించాలన్నారు, డోర్నకల్ కు చెందిన రైతు రాంరెడ్డి నాగేశ్వరరావు, రైతు భరోసా పథకం బాగుంటుందని ఈ కార్యక్రమంలో బోగస్ పట్టే దార్ పాస్బుక్కులను ఎరివేసి నూతనంగా పారదర్శకంగా పట్టేదార్ పాస్బుక్కులు ఇవ్వాలన్నారు,కౌలు రైతులకు కూడా రైతు భరోసా పథకం వర్తింపజేయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు, కంబాలపల్లి గ్రామంకు చెందిన రైతు వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో వ్యవసాయ కుటుంబం



అందరికీ వర్తింపజేయాలని తన అభిప్రాయాన్ని తెలిపారు,ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన రైతుల యొక్క అభిప్రాయాన్ని విన్న మంత్రివర్గ, ఉప సంఘంఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా కార్యక్రమాలు నిర్వహించి రైతులందరి అభిప్రాయం సేకరించి చట్టసభల్లో, శాసనసభ సభ్యుల అభిప్రాయాలను తీసుకొని రైతు భరోసాను అమలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు,

# అబార్షన్లు చేస్తున్న హాస్పిటల్స్ పై ప్రజావాణిలో యూత్ కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

జన సముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్: హుజురాబాద్-జమ్మికుంట పట్టణాలలో ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ చేసి యదేచ్ఛగా భ్రూణ హత్యలకు పాల్పడుతున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకుని భ్రూణ హత్యలకు సహకరిస్తున్న వైద్యులను గుర్తించి వారి గుర్తింపును రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ కి యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్, పర్లపల్లి నాగరాజులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ జమ్మికుంట ప్రాంతంలో విచ్చలవిడిగా వెలిసిన ఆసుపత్రులపై, అదేవిధంగా స్కానింగ్ సెంటర్లు ల్యాబ్ లపై చర్యలు తీసుకోవాలన్నారు. పేద ప్రజల వైద్య అవసరాలను ఆసరాగా చేసుకుని స్కానింగ్ లు పరీక్షల పేరిట వేలాది రూపాయలు దండుకుంటూ వైద్యాన్ని వ్యాపారం చేస్తున్నారన్నారు. ఇలాంటి ఆసుపత్రులకు సంబంధించిన వారు మెడికల్ షాప్ లలోనే మందులు తీసుకోవాలని సూచిస్తూ మెడికల్ మాఫియా కొనసాగిస్తున్నారన్నారు. గతంలో సైతం లింగనిర్ధారణ పరీక్షలు చేసి పట్టుబడిన ఆసుపత్రులపై నామమాత్రపు చర్యలు తీసుకోవడం వల్లనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. కానుక హాస్పటల్



లను గుర్తించి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నటువంటి సదరు ఆసుపత్రులపై స్కానింగ్ సెంటర్ లపై మెడికల్ షాప్ లపై శాఖా పరమైన చర్యలు తీసుకొవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, కమటం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గోవధ పశువుల అక్రమ రవాణా పై నిషేధ చట్టాలు ఉన్నా అధికారుల అండ, దండలతో నడుస్తున్నాయి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 15 మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని రహదారుల వెంబడి తిరిగే ఆవులను అక్రమంగా కబేళాల నిర్వాహకులు రహదారి పై రాజమార్గంగా తరలించుకు పోవడాన్ని నిరసిస్తూ... మానుకోట హిందూ సమాజ్ , మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు.కబేలా నిర్వాహకులు అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇందు భారతి మాట్లాడుతూ పట్టణం లోని పలు వీధులలో తిరిగే ఆవులను కబేలాలకు తరలించడం దుర్మార్గమని , దీనిపై ప్రశ్నించగా మున్సిపల్ ఉద్యోగి ఈ ఆవులను తరలించమంటనే తీసుకుపోతున్నామని కబేలా నిర్వాహకులే చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. వీధుల వెంబడి తిరిగే మూగజీవాలను మున్సిపల్ ఉద్యోగి అధికారుల కళ్ళు గప్పి అక్రమార్జనకు కొత్త పుంతలు తొక్కుతూ గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేల కబేలాలకు తరలించుకపోతుంటే ఆవులను అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.రాత్రి వేళ గుట్టు చప్పుడు గాకుండా పెద్ద ఎత్తున పశువులను అక్రమంగా తరలించుకు పోతున్న కబేలాల నిర్వాహకుల పైన వీధులలో తిరిగే ఆవులను కబేళాలకు తరలించుకుపొమ్మని చెప్పిన మున్సిపల్ ఉద్యోగి పై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రహదారుల వెంబడి తిరిగే పశు



వులను బందేలా దొడ్డి కి అప్పజెప్పాలి కాని , కబేలాలకు తరలించకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో మురళి, సాయి , ప్రశాంత్ , బద్రి , ప్రేంసాగర్ , వినయ్ , శ్రీను , భారత్ తదితరులు పాల్గొన్నారు



## మొహరం పండుగకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి ప్రతినిధి జులై 15 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామంలో మొహరం పండుగ( పీర్ల పండుగ) సందర్భముగా వెలుగు పెల్లి గ్రామానికి చెందిన పీరీలు ఈరోజు తుంగతుర్తి మండల కేంద్రంలో ఊరేగింపు నిర్వహించాయి. వెలుగు పల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు - అనిత దంపతులు పీర్ల పండుగ కొరకు 5000 రూపాయలు నిర్వాహకులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుమ్మరి వెంకన్న కుమ్మరి వీరయ్య స్వర్గం సందీప్ ముత్యాల సందీప్ ఎస్.కె నజీర్ వంగాల ప్రవీణ్ ముజావర్లు ఎస్.కె కమల్ ఎస్.కె హుస్సేన్ తుంగతుర్తి కాలనీవాసులు రాజు- దుర్గ, మల్లయ్య- వెంకటమ్మ, అశోక్- శైలజ, విక్రమ్- శ్వేత, ఆంజనేయులు- జల వేణి, హరి- కవిత తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతమ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తుంగతుర్తి మండల నాయకులు

తుంగతుర్తి ప్రతినిధి జులై 15 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పూలపాక రామచంద్రు కొండగడుపుల ఎల్లయ్య నాగయ్య నూతనంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రయత్నం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు అతను స్పందించి ఎస్సీ కులాల అభివృద్ధి కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు



## ఆర్ పి ఆర్ పి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గా సంధ్యారాణి బాధ్యతలు స్వీకరణ

తుంగతుర్తి ప్రతినిధి జులై 15 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల (ఆర్ పి ఆర్ పి) ప్రిన్సిపాల్ గా సంధ్యారాణి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన వై బి శ్యామలత సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి ఆహారాన్ని అందజేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతన ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన సంధ్యారాణిని పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు పాఠశాల సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.



## అంగన్వాడి టీచర్లు ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

### -టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పురపాలక సంఘం పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు,ఆయ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ డైరెక్టర్ నిర్మల కాంతి వెస్లీకి టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ వినతిపత్రం అందజేశారు.అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలను నిర్మించాలని,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు,సూపర్వైజర్ల సమస్యలను పరిష్కరించి,వారికి రావాల్సిన బకాయిలను వెంటనే ఇప్పించాలని కోరారు.



# స్వర్ణగీరీశునికి తులసి దళాలు.. పువ్వులతో సహస్రనామార్చన

### వెంకటేశునికి తోమాల సేవ.. ప్రత్యేక పూలలంకరణ

### అంగరంగ వైభవంగా వెంకటేశ్వర పద్మావతి అలివేలు మంగమ్మల కళ్యాణ

జనసముద్రం న్యూస్, జూలై 15:యాదాద్రి తిరుమల స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చకులు సోమవారం రోజు ఉదయం 5 గంటలకు స్వామి వారి మేలుకొలుపు , ప్రప్రథమ సేవ సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం సుప్రభాత సేవ అనంతరం సకల దేవతలు కొలువై ఉన్న గో పృష్ఠ దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించారు. ఉదయం 6 గంటలకు తులసి దళాలు పలు రకాల పువ్వులతో సహస్రనామార్చన గావించారు. వేద మంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాల నడుమ ఆగమశాస్త్ర రీతిలో స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే మరియు ఆలయ అర్చకులు కలసి అంగరంగ వైభవంగా వందలాది భక్తుల మధ్య నిర్వహించగా కళ్యాణం కమనీయం శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం అంటూ భక్తులు భక్తి పారావస్యంతో పొంగిపోయారు. స్వామివారి ధర్మ దర్శనానికి గంట సమయం , ప్రసాదాల విక్రయాల క్యూ లైన్ లలో అర గంట సమయం పడుతుంది. స్వర్ణగిరిలో జరుగుతున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 1 వేయి 800 మందికి పైగా భక్తులు నిత్య అన్నప్రసాదాన్ని స్వీకరించాలని ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ , మురళీకృష్ణలు తెలిపారు.

## నూతన హైమ్యాక్స్ లైట్లను ఏర్పాటు చేసిన డా.ర్యాకల శ్రీనివాస్



భువనగిరి రూరల్ , జనసముద్రం న్యూస్,జూలై 15 :

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద ఇటీవల గాలివానలకు ధ్వంసమైన హై మాక్స్ లైట్లను తొలగించి వాటి స్థానంలో సొంత నిధులతో నూతన హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా గ్రామస్తులు నూతన హైమాక్స్లైట్లను ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.



## ప్రముఖ వైద్యులు అంకతి ప్రవీణ్ కు ఘన సన్మానం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి:ప్రముఖ వైద్యులు, సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ అంకతి ప్రవీణ్ ను ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని దుర్గా హాస్పిటల్ డాక్టర్ పోతరాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత న్యూరో వైద్య శిబిరం నిర్వహించిన సందర్భంగా పెరిక సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పుష్పగుచ్చం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. నాయకులు మాట్లాడుతూ... హుజురాబాద్ నియోజకవర్గం ప్రాంతానికి చెందిన డాక్టర్ ప్రవీణ్ వైద్య రంగంలో, సామాజిక ప్రజా సేవా రంగంలో అనేక సేవలు అందిస్తున్నారన్నారు. ఈ సన్మాన కార్యక్రమం హుజురాబాద్ మండల పెరిక సంఘం అధ్యక్షులు మీస రమేష్, ఆధ్వర్యంలో జరిగిన సన్మానోత్సవానికి తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం కార్యదర్శి అంకతి శ్రీనివాస్ అలియాస్ వాసు, ఆకుల వెంకటరాజం, పెట్టం కుమారస్వామి, ముక్కెర కనకయ్య ఉగ్గే పరమేశ్వర్, మీస తిరుమలేష్, భారత రజనీకాంత్, సందెల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన

జన్నారం మండలం విలేఖరి, జన సముద్రం న్యూస్, జులై 15

జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డు మైసమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారు. సోమవారం మధ్యాహ్నం కలమడుగు గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన నిర్మించిన రోడ్డు మైసమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బి.సత్తయ్య ప్రతి సంవత్సరం రోడ్డు మైసమ్మ అమ్మవారికి బోనాలు నిర్వహిస్తామని, ఈ ద అమ్మవారి దేవాలయాన్ని నిర్మించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# డీఎస్సీ దరఖాస్తులో ఓ జిల్లా

### హాల్ టికెట్ లో మరో జిల్లా..

### డీఎస్సీ పరీక్ష కేంద్రాలలో మార్పులు జరపాలి.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 15 జూలైతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ డీఎస్సీ అభ్యర్థులు ఇటీవలనే భారీస్థాయిలో భర్తీ చేయబోయే టీచర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న విషయం తెలిసిందే. పరీక్ష రాసే



అభ్యర్థులు కరీంనగర్ జిల్లా వాసులు కాగా వారికి పరీక్షా కేంద్రం మరో జిల్లాలో (మేడ్చల్ జిల్లా) అలాట్ చేస్తూ హాల్ టికెట్లు జారీ చేశారని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సుదూర ప్రాంతాలలో డీఎస్సీ పరీక్షలు రాయడం అంటేనే ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. మరోవైపు భారీ వర్షాలు కురుస్తున్న విషయమై అభ్యర్థులు ఏం




చేయాలో పాలు పోక ఆందోళన చెందుతున్నారు. కరీంనగర్ జిల్లా అభ్యర్థి కి సుదూర ప్రాంతంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లో పరీక్షా కేంద్రం అలాట్ కావడంతో కంగుతిన్నారు.చాలా మంది అభ్యర్థులకు ఇదే పరిస్థితి నెలకొంది. కరీంనగర్ జిల్లాలోనే పరీక్షలు రాసేందుకు అనుగుణంగా పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని, డీఎస్సీ హాల్ టికెట్ల లో మార్పులు చేర్పులకు అవకాశం కల్పించాలని తమ గోడును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించుకుంటున్నారు. ఈనెల 18 నుండి డీఎస్సీ పరీక్షలు మొదలుకానుండగా రోజు రోజుకు వారి ఆందోళనలు మరింత ఉధృతంగా పెరుగుతున్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరీక్షా కేంద్రానికి ఈనెల 30వ తేదీన ఉదయం 9 గంటల కు స్కూల్ అసిస్టెంట్ సోషల్ పరీక్ష ఉండనుంది. డీఎస్సీ పరీక్షా కేంద్రం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నుండి కరీంనగర్ జిల్లా కేంద్రం కు మార్చాలని హెల్ప్ డెస్క్ కు విజ్ఞాపన చేశారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉన్నత స్థాయి విద్యా శాఖ అధికారులు తక్షణమే స్పందించి పరీక్ష కేంద్రాలు మార్పులు జరపాలని నిరుద్యోగ డీఎస్సీ అభ్యర్థులు ప్రభుత్వాన్ని మరోమారు వేడుకుంటున్నారు.

# దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేయాలి

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన

### దళిత బంధు సాధన సమితి.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 15 జూలైకరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండలాలకు చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలకు రెండో విడత దళిత బంధు నిధులు మంజూరు చేయాలని సోమవారం రోజున ప్రజావాణిలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తికి దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. రేపు 16 -జూలై- 2024న నిర్వహించబోయే అన్ని జిల్లాల కలెక్టర్లతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రేపు జరగబోయే వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ లో కరీంనగర్ జిల్లాలోని దళిత బంధు పథకం అమలు విషయమై చర్చకు తీసుకు రావాలని లబ్ధి దారులు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. దళిత బందు పథకం ప్రస్తావనలు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని అధికారులు సమాధానము ఇచ్చినట్లు దళిత బంధు సాధన సమితి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దళిత బంధు పథకం రెండో విడత నిధులు మంజూరు కాకపోవడంతో ఎక్కడి



షాపులు అక్కడే గప్ చుప్ గా ఉన్నాయి.అర్హులైన మరికొన్ని దళిత కుటుంబాలు దళిత బంధు పథకం మంజూరు కోసం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. అధికారులు దాట వేసే ధోరణి కనబరిచడంతో లబోదిబోమంటున్నారు. ఈ కార్యక్రమంలో కొలుగూరి సురేష్, కొలుగూరి నరేష్, రామంచ రాకేష్, అకినపల్లి ఆకాష్, ఇనుగాల భిక్షపతి, దాసారపు నాగరాజు, కోడెపాక రక్షిత్, రామంచ శ్రీకాంత్, మహంకాళి రమేష్, గాజుల కుమార్, దేవరకొండ సరిత, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై ఫారెస్ట్ శాఖ దౌర్జన్యాలు ఆపాలి.

### జిల్లాలో ప్రభుత్వ భూముల కబ్జాలు చెయ్యడంలో గత ప్రభుత్వ పద్ధతే కొనసాగుతుంది.

### బొగ్గు బ్లాక్ ల వేలంలో

### బీజేపీ,కాంగ్రెస్,బిఆర్ఎస్ లకు తేడాలేదు.

### జిల్లాలో మత ఘర్షణలు పెట్టించే పనిలో బీజేపీ,దాని సంస్థలు.

ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం న్యూస్) జూలై 15 భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు )మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశం తేది:14/7/2024 న శ్రీరాంపూర్ ఆఫీసులో కె.అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పైళ్ళ ఆశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరై మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు, కార్మికులేదుర్కొంటున్న సమస్యల మీద ఈ సమావేశంలో చర్చించి వాటి పరిష్కారం కోసం పోరాట కార్యక్రమాలు రూపొందించుకోవడం జరిగింది. పోడు సాగుదారులపై,పట్టా భూమిదారులపై ఫారెస్ట్ శాఖ అధికారులు నిత్యం దౌర్జన్యాలు చేస్తున్నారు.వ్యవసాయ పనులు చేసుకోకుండా అడ్డుకోవడం,వేసిన పంటలపై గడ్డి మందు కొట్టి చంపడం జరుగుతుంది. మరో ప్రక్క గత ప్రభుత్వంలో కొనసాగినట్లుగానే చిన్న,సన్నకారు రైతుల భూములను,ప్రభుత్వ భూములను భూ కబ్జాదారులు బలవంతంగా లాక్కోవడం,కబ్జాలు చెయ్యడం జరుగుతుంది. బీజేపీ జిల్లాలో మత ఘర్షణలను పెట్టీ లాభపడలని చూస్తుంది.జిల్లాలో ఇప్పటికే జరిగిన కొన్ని సంఘటనలు చూస్తే నిజమేనని




తెలుస్తుంది.జిల్లా ప్రజలు మతోన్మాద రాజకీయాలను త్రిప్పికొట్టి జిల్లా ప్రజల ఐక్యతను చాటాలని సీపీఎం పిలుపునిస్తుంది. పని చేసి నెలలు గడుస్తున్నా ఉపాధి హామీ కూలీలకు బిల్లు చెల్లించలేదు,ఇళ్ల స్థలాలకు పట్టాలు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని,శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ వేలం పాట రద్దు చేసి సింగరేణికి ఇవ్వాలని,ప్రైవేటీకరణ ఆపాలని,6 గ్యారంటీలు అమలు చేసి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని,బొగ్గు బ్లాక్ ల వేలం పాట బిజెపి,కాంగ్రెస్, బి ఆర్ ఎస్ కలిసి వేలం వేస్తున్నాయి.మంచిర్యాల జిల్లా సమస్యలపై సీపీఎం చెయ్యబోయే పోరాటాలకుసామాజిక సంఘాలు,లౌకికవాదులు,మేధావులు అండగా నిలవాలని పిలుపు నిస్తున్నము. ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి,కె అశోక్,దాసరి రాజేశ్వరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,బోడంకి చందు, దుంపల రంజిత్ కుమార్,గోమాస అశోక్,దాగం రాజారాం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు

### వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి జులై :15 దేవరకొండ నియోజకవర్గంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేయడాన్ని నిలుపుదల చేయడాన్ని ఆర్డిఓ బాణావత్ శ్రీరాములు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం సామాజికవేత్త రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి మాట్లాడుతూ... వెనుకబడిన ప్రాంతమైన ఇక్కడ నిరుపేదలైనటువంటి ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ పిల్లలు ఉండడం వలన ఆర్థిక స్తోమత లేక పోవడం వల్ల కార్పొరేటు స్కూల్లో చదువుకోలేక మెరుగైన చదువు కోసం ప్రైవేటు పాఠశాలకు వెళ్తే పాఠశాల యజమానులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసి నిరుపేదలైనటువంటి పిల్లలు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. తక్షణమే నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రవేట్ పాఠశాల యజమానులకు సమీక్ష సమావేశం నిర్వహించి అధిక ఫీజులు వసూలు చేయకుండా నియంత్రించాలని ఆర్డీవోకు తెలిపారు. లేని సమక్షంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రమౌళి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, చేరుపల్లి జయలక్ష్మి, కూరెళ్ళ కృష్ణ చారి,ముసిని సత్యం, రజినీకాంత్, గౌరోజు బ్రహ్మచారి ,కూరెళ్ళ రామకృష్ణ చారి, ఇరగ దిండ్ల కృష్ణ, కొర్ర కిషన్ నాయక్,బొడ్డు మల్లేష్ గౌడ్, రాజలక్ష్మి , మంగమ్మ ,వనం బుచ్చయ్య, కోప్పరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే కుంభంకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మహదేవపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను స్థానిక కాంగ్రెస్ నాయకులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎన్నో రోజుల కళ నెరవేరిందని గ్రామస్తులంతా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉద్యమకారులపై కేసీఆర్ పెట్టిన అక్రమ కేసులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తివేయాలి... పెరుగు కుమార్, రేషపల్లి నవీన్ డిమాండ్... కోర్టుకు హాజరైన సిపిఐ నేతలు గిరిజన రైతులు

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 15

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అధికారంలో ఉన్న 10 ఏళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష మరియు ఇతర ఉద్యమకారులపై నాడు కెసిఆర్ పెట్టిన అక్రమ కేసులన్నీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక రివ్యూ నిర్వహించి అక్రమ కేసులన్నీ ఎత్తివేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ డిమాండ్ చేశారు... సాలార్ తండా గిరిజన రైతుల భూములు నూతన కలెక్టరేట్ కోసం ఆనాడు అక్రమంగా లాక్కుంటుంటే ఉద్యమించి నకేసులో భాగంగా నేడు సిపిఐ నేతలు గిరిజన రైతులు కోర్టుకు హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ నేతల పోరాట ఫలితంగా గిరిజన రైతులకు ఎకరాకు 21 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చిందన్నారు... ఆనాడు కెసిఆర్ పదేళ్ల కాలంలో అక్రమ నిర్బంధంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ఉద్యమకారులపై కేసులు పెట్టారన్నారు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు శాఖతో ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి ఈ కేసులన్నీ ఎత్తివేయాలని లేకపోతే కేసులు చుట్టూ తిరుగుతున్న ఉద్యమకారులతో ఆందోళన తప్పదని హెచ్చరించారు. కోర్టుకు హాజరైన వారిలో శివాజీ సురేందర్ వెంకన్న బాలు ఉన్నారు

# రాష్ట్ర పౌరసరఫరాల ఆదేశాల మేరకు తక్కువ ధరకు బియ్యం, కందిపప్పు పంపిణీ





జనసముద్రంన్యూస్, జులై15, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.మాచర్ల పట్టణంలోని కోదండ రామాలయం వద్ద దుర్గి, మాచర్ల డాల్ మిల్లర్స్ అసోసియేషన్, రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటు ధరల్లోనే నిత్యవసర సరుకులు అందించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో ధనుంజయరెడ్డి, ఎంపీడీవో సరోజినీ పాల్గొని పేదలకు కందిపప్పు, బియ్యం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మార్వో ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ.. కందులకు సంబంధించిన చిన్న పంటల దిగుబడి తగ్గటం వల్ల బయట మార్కెట్లో కిలో కందిపప్పు180 రూ.లుగా ఉంది. ఐతే ప్రభుత్వం చొరవ తీసుకొని కిలో 160రూ.లకే, 55రూ.లు ఉన్న బియ్యం 49రూ.లకే ఇవ్వటం చాలా శుభ పరిణామం అన్నారు. ప్రజల స్పందన ఎక్కువగా ఉంటే మరొక కౌంటర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. క్వాలిటీ రైస్, కందిపప్పు మాచర్ల, దుర్గి దాల్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారం తో అందించటం జరుగుతుందని, దీనికి రేషన్ కార్డు సరిపోతుందని ఎమ్మార్వో తెలియజేశారు. వీటిని అమ్ముకోవద్దని ఇంట్లో కి ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కౌంటర్ ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 6గం.ల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజల నుంచి వచ్చే స్పందనను బట్టి మరో రెండు కౌంటర్ లు ఏర్పాటు చేస్తామని, లేదా కొంచెం ముందుగా అంటే ఉదయం 8గం.ల నుండే ఇచ్చే ఏర్పాటు అయినా చేస్తామని, అవసరాన్ని బట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా మరికొన్ని కౌంటర్లు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఇక ఎంపీడీవో సరోజినీ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్కెట్లో 180రూ.లు ఉన్న కందిపప్పు 160రూ.లకు, 55రూ.లు ఉన్న బియ్యం 49రూ.లకు ఇవ్వడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామాల ప్రజలకు తెలియజేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, దాల్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నియంత్రణ కార్యక్రమం



జనసముద్రం న్యూస్-దొనకొండ ప్రతినిధి స్థానిక దొనకొండ మండలంలో శ్రీనిధి కమ్యూనిటీ హాల్ నందు డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారెడ్డి మరియు మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్. మరియు డాక్టర్ కె సునీత ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే గృహాలకు మరియు స్కూల్స్ కు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కే సునీత తెలియజేశారు ఇందులో భాగంగా ఏఎన్ఎంలు. మరియు ఆశ వర్కర్లతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంలో ఎటువంటి చర్యలు చేపట్టాలి ఆ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయో ఎలా గుర్తించాలి పలు అంశాలపై అవగాహన కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారెడ్డి మరియు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సిబ్బందికి పలు సూచనలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మైక్రో బ్యాక్టీరియా లే ప్రేఅను బ్యాక్టీరియా నుండి వ్యాధి సంక్రమిస్తుందని ఈ క్రిములు ఉన్నవారు తొలి దశలో గుర్తించిన ఎడల వ్యాధిని కంప్లీట్ గా నయం చేయవచ్చు అంగవైకల్యం రాకముందే వ్యాధి తీవ్రత చెందకు ముందే వ్యాధిని గుర్తించి తగు చికిత్స తీసుకుంటే వ్యాధి నయమవుతుందంటూ వ్యాధి యొక్క లక్షణాలు వివరిస్తూ రాగి రంగు మచ్చలు ఉన్న ఎడల కాళ్లు లేక చేతులు కండరాలలో బలహీనత చేతులు పాదాలు నర్మలలో తిమ్మిర్లుగా అనిపించడం నొప్పిగా అనిపించి పుండ్లు చేతిలో పాదాలలో ఉండటం కళ్ళు పూర్తిగా మూసుకోలేకపోవడం చెవి తమ్మెలు మందంగా మారటం చర్మంపై వ్యాధి లక్షణాలుగా గుర్తించి వారికి వెంటనే సంబంధిత డాక్టర్లను సలహా పాటిస్తే తప్పకుండా వారికి తప్పకుండా వ్యాధి తగ్గిపోతుంది అంతే కాకుండా వ్యాధి లక్షణాలు ఉన్నప్పుడు వాటిని వాటిని గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారెడ్డి. డాక్టర్ శుక్రు నాయక్. మరియు డాక్టర్ కె సునీత. హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి. హెల్త్ సూపర్వైజర్ ఫ్లెమింగ్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**-అధికారులు చేసే కృషిలో..... ప్రజలు కూడా భాగస్వామ్యులు కావాలి**

**పరిసరాల పరిశుభ్రత,సిజనల్ వ్యాధుల నియంత్రణకు.... మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాము**

**డెంగ్యూ బారిన పడి నా తల్లి చికిత్స పొందుతున్నారు....మరొకరు బాధపడకూడదన్నదే నా ప్రయత్నం: ఎమ్మెల్యే రాము**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జులై.15.గుడివాడ పట్టణంలోని పరిసరాల పరిశుభ్రత మరియు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గుడివాడ పురపాలక సంఘ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కమిషనర్ సుబ్రహ్మణ్యం, పురపాలక సంఘ శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు. వార్డుల వారీగా పరిసరాల పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు.ఈ సందర్భంగా దోమలు మరియు వ్యాధులకు కారకమైన క్రిముల నిర్మూలనకు క్రమం తప్పకుండా ప్రతి వీధిలో ఫాగింగ్.... స్ప్రేయింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే రాము ఆదేశించారు.అలాగే రోడ్లపై ,ఖాళీ స్థలాల్లో వర్షం నీరు నిలవకుండా శానిటేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు.ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలు పారదర్శకంగా ఉండాలని.... కింద స్థాయి సిబ్బంది నుండి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని.... సచివాలయ కార్యదర్శుల సేవలను కూడా వినియోగించుకోవాలని సమావేశంలో ఎమ్మెల్యే రాము అన్నారు. టీడ్కో, జగనన్న కాలనీలలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి 30 మంది కార్మికులను నియమించేలా.... పురపాల శాఖకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో అనుమతులు వస్తాయని అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడలో డెంగ్యూ బారిన పడి నా తల్లి చికిత్స పొందుతున్నారని.... నియోజకవర్గంలోని మరొకరు ఈ వ్యాధి బారిన పడి బాధపడకూడదనే అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీల సక్రమ నిర్వహణకు ప్రత్యేకంగా దృష్టి పెట్టామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. వ్యాధులకు కారణమయ్యే దోమలు మరియు క్రిములను నిర్మూలించేలా మలాతీన్,యం.యల్ అయిల్, బైటెక్స్, తిమోఫాస్ మందులను అవసరమైన మోతాదులో సిద్ధం చేశామని....పట్టణంలోని ప్రతి వీధిలో దోమల నియంత్రణకు స్ప్రేయింగ్, ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే రాము తెలిపారు. దోమల నియంత్రణకు వినియోగించే మందుల కొనుగోళ్లలో గత ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగేదని , ప్రస్తుతం అలాంటివి జరిగితే సహించే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతకు మున్సిపల్ సిబ్బంది చేస్తున్న కృషిలో..... ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు సహకారం అందించాలని.... అవగాహన రాహిత్యంతో కొందరు చేసే పనుల వల్ల మున్సిపల్ సిబ్బంది ఎంత కష్టపడినా పరిస్థితి యథాస్థితికి వస్తుందని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు, మున్సిపల్ డి ఈ ప్రవీణ్, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ మున్సిపల్ ఏఈలు, సానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అశేష ప్రజాభిమానం మధ్య దెందులూరులో ప్రారంభం అయిన "మీకోసం - మీ చింతమనేని" కార్యక్రమం



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 15"ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా స్వయంగా రంగంలోకి దిగిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్మీకోసం - మీ చింతమనేని" పేరుతో తెల్లవారుజామున 6గంటల నుంచే నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేలా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నూతన కార్యక్రమం ప్రారంభంతొలిరోజు పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం 6గంటల నుంచి నుంచి దెందులూరు మండలం పెరుగుగూడెం, గోవిందపురం, చల్ల చింతలపూడి,కొత్త కమ్మ పేట గ్రామాల్లో పర్యటించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్గ్రామ గ్రామాన చింతమనేనికి ఘన స్వాగతం పలికిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు - గజమాలలు,పూల జల్లులు, మహిళల మంగళ హారతులతో వాడ వాడలా ఆత్మీయ స్వాగతంపెరుగు గూడెం కమ్యూనిటీ హాల్ లో గ్రామస్థుల సమక్షంలోనే పలు శాఖల అధికారులతో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గ్రామ సమీక్ష సమావేశం5ఏళ్ళ వైసిపి పాలనలో అస్తవ్యస్తంగా మారిన పాలనతో కలిగిన పలు సమస్యలను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకు వచ్చిన గ్రామస్థులు - సత్వరమే గ్రామస్థుల సమస్యలు పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే చింతమనేని ఆదేశాలు జారీకమ్యూనిటీ హాల్ స్లాబ్ అధ్వాన్నంగా ఉందని గ్రామస్థులు తెలుపడంతో నెచ్చేన ద్వారా పైకి ఎక్కి స్వయంగా స్లాబ్ పరిస్థితి పరిశీలించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ - అనంతరం గ్రామాల్లో ప్రజలు చెప్పిన కల్వర్టులు, డ్రెయిన్లు సహా అనేక సమస్యలను స్వయంగా పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "గత 5 ఏళ్లుగా వైసిపి చేసిన అవినీతి అక్రమాల పాలన వల్ల దెందులూరు నియోజక వర్గంలోని గ్రామాలు మొత్తం అధ్వాన్నంగా తయారయ్యి, ప్రభుత్వ నిరాదరణకు గురయ్యాయని అన్నారు. వైసిపి నాయకులకు ఎప్పుడూ దోచుకోవడం, దాచుకోవడం మీద ఉన్న దృష్టి, గ్రామాల అభివృద్ధి - సమస్యల పరిష్కారంపై లేకుండా పోయిందని అన్నారు. అందువల్లే అటువంటి అవినీతి నాయకులను ప్రజలు గద్దె దించి కూటమి ప్రభుత్వానికి భారీ స్థాయిలో అధికారం అందించారని అన్నారు.. ఇచ్చిన హామీల అమలులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అధికారం చేపట్టిన నెల లోపే పెంచిన ఫించన్లు లబ్ధిదారులకు అందించటం సహా అనేక హామీలు అమలు చేయటం రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని, బాబు సూపర్ 6 పథకాన్ని అమలు చేసి పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే లక్ష్యంగా "మీ కోసం మీ చింతమనేని" అనే కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగిందని, అందులో భాగంగానే తెల్లవారుఘామునుంచే గ్రామాల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్య నిర్వహణ సహా పలు అంశాలను స్వయంగా పరిశీలిస్తూ, గ్రామస్థులు చెప్పే సమస్యలను సత్వరమే పరిష్కారం జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు" చింతమనేని ప్రభాకర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), పెదవేగి పెదపాడు ఏలూరు రూరల్ మండల పార్టీల అధ్యక్షులు బొప్పనసుధ, లావేటి శ్రీనివాస్, నంబూరి నాగరాజు, దెందులూరు మండల పార్టీ సెక్రటరీ నాగనబోయిన సత్యనారాయణ, తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ పరసా వెంకట్రావు, గ్రామ పార్టీల అధ్యక్షులు పావులూరి దశదరామయ్య (పెరుగు గూడెం), రాము గౌడ్ (చల్ల చింతలపూడి), మాజీ సర్పంచ్లు హేమ శ్రీనివాస్, వల్లూరి వీరరాఘవులు, ముమ్మిడి మోహన్ రావు, క్లస్టర్ ఇంచార్జిలి గారపాటి కొండయ్య చౌదరి, బొడ్డేటి మోహన్, తాతా సత్యనారాయణ, మంచినేని శ్రీనివాస్, పార్టీ నాయకులు కమ్మ శివరామకృష్ణ, పర్వతనేని రామకృష్ణ, వడ్లపూడి ప్రసాద్, పసుమర్తి మధు, యలవర్తి శ్రీనివాస్, పాటేశ్వర రావు, తూలపాటి ఆంజనేయులు, మోదుగుమూడి రాంబాబు, మొదుగుమూడి వెంకటరావు, ఎంపీడీవో శ్రీలత, ఎమ్మార్వో జితేంద్ర, లీలా ఇరిగేషన్ కిషోర్, సహా పలు శాఖల అధికారులు, పలువురు క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, టిడిపి జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు..



# రాష్ట్రం సరిహద్దులు దాటిన అభిమానం

జనసముద్రంన్యూస్, జులై 15, పల్నాడు జిల్లా, మాచర్ల. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ భారీ విజయం సాధించడం తో ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో స్థిరపడ్డ ఆంధ్ర సాఫ్ట్వేర్ ఫార్మా సిటికల్స్ ఎంప్లాయిస్ సోమవారం మాచర్ల పట్టణం నందు మాచర్ల నియోజకవర్గ సీనియర్ నేత, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ని కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంకా భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు అవసరం వచ్చినా మా సహాయ సహకారాలు అందిస్తామని సాఫ్ట్వేర్ బృందం మరియు ఫార్మా సిటికల్స్ టీం హెడ్ క్రాంతి కుమార్ వెల్లడించారు.



# పల్నాడు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాసరావు ఐపిఎస్

జనసముద్రంన్యూస్, జులై 15, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.

పల్నాడు జిల్లా ఎస్పీ గా నియమించబడిన కె.శ్రీనివాసరావు ఐపీఎస్ సోమవారం జిల్లా కేంద్రమైన నర్సరావుపేట ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...చరిత్రాత్మకమైన పల్నాడు జిల్లాకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఎన్నికల తరువాత పల్నాడులో అనేక సమస్యలు వచ్చాయి...గతంలో ఉన్న ఎస్పీ వాటిని సమర్ధవంతంగా పరిష్కారించారు. నేను కూడా జిల్లాలోని పరిస్థితులను తొందరగా అవగాహన చేసుకుని చట్టపరంగా అన్ని సమస్యలు పరిష్కరిస్తాను..చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటాము...జిల్లాలో తప్పుడు కేసులు బనాయించకుండా చూసే%శీ%దుకు కృషి చేస్తాను అని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో మహిళలకు రక్షణ కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటా%శీ%...యాంటీ డ్రగ్స్ పై జిల్లాలో 100 రోజులు క్యాంపెన్ చేస్తాము...గంజాయి విక్రయాలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వాటిని ఆధారాలతో అవసరమైతే ఇతర శాఖలతో కలిసి ముందుకు వెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటాము...ఏ సమస్యలు ఉన్నా ప్రజలు తమ వద్దకు వచ్చి నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని,ప్రజలు అనవసరమైన విషయాలకు ఘర్షణలకు పాల్పడి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దు...పల్నాడు పోలీసులు ప్రజలకు సేవలు చేయటం కోసం సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా హామీ ఇచ్చిన చిర్రీ బాలరాజు

జీలుగుమిల్లి, జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ,జులై 15

బీ నియోజకవర్గంలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు అన్నారు. ఆదివారం జీలుగుమిల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బర్రింకలపాడు ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలో జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్ లు ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుతం కూడా జర్నలిస్టులకు ఆ సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు .జీలుగుమిల్లిలో ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ నీ కూడా కలిసి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొంతు రామారావు, సీనియర్ జర్నలిస్టులు మర్రి జాన్ మోజేష్ ,నక్క శ్రీను, సభ్యులు మేకల మంగరాజు, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యతనివ్వాలి:కలెక్టర్ హనుమంతు

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ హనుమంతు ప్రజల నుండి 65 ఫిర్యాదులను స్వీకరించారు.ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గంగాధర్,బెన్ షాలోమ్,ఏఓ జగన్మోహన్ గౌడ్,జెడ్పి సీఈఓ శోభారాణి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం16,జూలై,2024

## చిన్న వెంకన్న శ్రీవారిసేవలో జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ దంపతులు

(జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజకవర్గం(ప్రతినిధి) ద్వారకాతిరుమల, జులై15:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయానికి జిల్లా నూతనఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ దంపతులు సోమవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా వారు బంగారు వాకిటిన ప్రవేశించి స్వామివారిని,పద్మావతి, అలివేలుమంగ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని



ప్రసాదాలను అందజేశారు. డీ ఈ వో, మరియు. ఏ ఈ ఓ.మెట్టపల్లిదుర్గారావుస్వామివారిజ్ఞాపికను అందించారు.

## 108 వాహనంలో మగ బిడ్డని జన్మనిచ్చిన మహిళ



చిట్వేల్,జూలై15,జనసముద్రంన్యూస్:
చిట్వేల్ మండలం నగిరిపాడు పంచాయతీ పెద్దూర్ ఎస్టి కాలనీ చెందిన శివనాగులు అనే మహిళకు సోమవారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందజేశారు. ఈ మేరకు 108 సిబ్బంది ఈఎంటి వీరాంజనేయులు, పైలెట్ కాకి శీను లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గం మధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో నైపుణ్యంతో ప్రసవం పోసి తల్లి బిడ్డను కాపాడారు. శివ నాగ పండంటి మగ బిడ్డను జన్మనిచ్చింది. అనంతరం చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సేవలు చాలా ఉపయోగపడతాయని మాలాంటి నిరుపేదలకు ఫోను చేసిన వెంటనే వచ్చి చాలా ఉపయోగపడుతుందని మేము వాళ్ళ కృతజ్ఞతలు చెప్తున్నాము 108సిబ్బందిని పలువురు అభినందించారు.

## బదిలి పై వచ్చింన ఎస్ ఐ నరేష్ కు సన్మానించిన విజయ్ పాటిల్.

సంగారెడ్డి జిల్లా ఝురసంగం మండలం జనసముద్రం ప్రతినిధి:- కథనం 15జులై.
ఝురసంగం:-చీరాగ్పల్లి ఎస్ఐ గా విధులు నిర్వహించిన నరేష్ బదిలి పై ఝురాసంగం పోలీస్ స్టేషన్ కి విచ్చేసినందుకు మండలంలోని కంబాలపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు విజయ్ పాటిల్ శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఝురసంగం నూతన ఎస్సైగా విజయవంతంగా విధులు నిర్వహించాలని శు భాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు ప్యాలవరం మాజీ ఉపసర్పంచ్ మాణిక్యం యాదవ్, దేవరంపల్లి మాజీఉపసర్పంచ్శివశంకర్యాదవ్,సంతోష్ పాటిల్, పావుల్యువనాయకులుతదితరులుంపాల్గొన్నారు.



## హార్ట్ ఎటాక్ తో వివాహిత మృతి





జన సముద్రం న్యూస్ రిపోర్టర్ 15 జూలై :
గంగారం మండలం కామారాం గ్రామానికి చెందిన దార పద్మ వయసు 40 సం రాలు రెండు రోజుల క్రితం హార్ట్ ఎటాక్ రావడం తో హుటాహుటిన హైదరాబాద్ ఘాంది హాస్పిటల్ కు తరలించారు కాగా డాక్టర్స్ సీరియస్ గా ఉందని ట్రీట్మెంట్ చేసినప్పటికి ఫలితం దక్కలేదు నిన్న రాత్రి 12 గంటల కు మరణించడం జరిగింది ఈ రోజు సోమవారం దార పద్మ స్వగ్రామం కామారామ్ లో అంత్యక్రియలు జరిగాయి ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జాతీయ నాయకులు గుగ్గిల పీరయ్య మాదిగ మహబూబాబాద్ జిల్లా నాయకులు మిడతపెల్లి యకయ్య మాదిగ గంగారం అధ్యక్షులు దార చిరంజీవి హాజరై నివాళులు అర్పించారు కాగా 2సం రాల క్రితం దార పద్మ భర్త దార శ్రీను కూడా అనారోగ్యం తో మరణించాడు వీరికి ఒక కుమారుడు దార అజిత్ వయసు 22సం రాలు కుమారుడు ఉన్నాడు అప్పుడు తండ్రి యిపుడు తల్లి చనిపోవడం తో దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు కావున ప్రభుత్వం ఆదుకొని ఈ కుమారుని ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ప్రభుత్యం ఏమైనా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిల్ల పీ రయ్య మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## పరిశుభ్రత లోపం వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించిన...
## అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు వెల్లడి

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 15
ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు విజ్రింబించే అవకాశం ఉందని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు సూచించారు స్థానిక పెదవేగి మండలం వెంకటకృష్ణాపురం గ్రామంలో పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ పూర్ణిమ డాక్టర్ మాధవి సూచనల మేరకు ఆరోగ్య సిబ్బంది చేత ఇంటింటా ఫీవర్ సర్వే, దోమలు లార్వా పెరిగే స్థలాలను గుర్తించి వాటిని నాశనం చేయడం కార్యక్రమం నిర్వహిస్తూ అక్కడ ప్రజలకు వర్షాకాలంలో సంభవించే అంటువ్యాధులైన డెంగు, మలేరియా, టైఫాయిడ్,నీళ్ల విరోచనాలు, కామెర్లు మొదలగు వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా దోమల ద్వారా వచ్చే వ్యాధులైన డెంగ్యూ మలేరియా చికెన్ గునియా జ్వరాలు కారణమైన దోమలు మంచినీటి నిలువ ప్రాంతాలైన నీళ్ల తొట్టెలు, నీళ్లకుండీలు, డ్రమ్ములు, వాడేసిన కొబ్బరి బొండాలు టైర్లు పూలకుండలు రుబ్బురోలు ఎయిర్ కూలర్స్ ఫ్రిజ్ వెనుక బాక్సు మొదలుగు స్థలాల్లో పెరుగుతాయి కాబట్టి వారానికి ఒకసారి ఫ్రైడే ఆచరించాలని సూచించారు అలాగే




వ్యక్తిగత పరిశుభ్రత లోపం వల్ల నీళ్ల విరోచనాలు, టైఫాయిడ్,కామెర్లు సంక్రమిస్తాయి కాబట్టి భోజనానికి ముందు ముందు చేతులు పరిశుభ్రపరచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ఎవరికి ఎటువంటి అనారోగ్య సమస్య ఉన్న అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని వ్యాధులు పట్ల అశ్రద్ధ చేస్తే ప్రాణాపాయమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన పెదవేగి,గోపన్నపాలెం లలో అన్ని పరీక్షలు ఉచితంగా చేస్తారని సూచించారు అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ కరపత్రంలో ఉన్న విషయాలు ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి.రోజ్ మేరీ హెల్త్ సూపర్వైజర్ రమేష్ హెల్త్ అసిస్టెంట్స్ మేక శ్రీనివాసరావు,రమేష్ బాబు, ప్రసాద్, విజయవర్ధన్,mlhp, anm, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## వత్తిడి లేకుండా సునాయాసంగా బోధించవచ్చు

జనసముద్రం న్యూస్, కంచర పాలెం,, విశాఖపట్నం,జూలై15
వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ & ఆంధ్రప్రదేశ్ చిల్డ్రన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో కంచరపాలెం బి.ఎన్.ఆర్ ఫౌండేషన్ లో ట్యూషన్ కేంద్రాల నిర్వాహకుల ప్రాంతీయ శిక్షణా శిబిరం రెండు రోజులలలో వత్తిడి లేకుండా సునాయాసంగా ఎలా బోధించవచ్చు అనేది స్టేట్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ అనంతలక్ష్మి గారు, తెలుగు, ఇంగ్లీష్, మాథ్స్ తెలియజేశారు. సౌండ్స్, గుర్తించడం, బ్లెండ్ చేయడం తరువాత చదవడం ఈ ప్రక్రియ రివర్స్ లో చేసి పిల్లలు సులువుగా నేర్చుకునే ప్రక్రియను వదలివేసారు. అనేక దేశాలలో ఈ పద్ధతిలోనే భాష నేర్పిస్తారు. ఆక్టివిటీ ద్వారా అంకెలు లెక్కలు నేర్చుకుంటారు అందుకు భిన్నంగా ప్రతి ఒక్కటి గుర్తు పెట్టుకోవడం వలన ముందు నేర్చుకున్నవి మరచి పోవడం జరుగుతున్నది. అదే విధంగా ప్రముఖ కార్టూనిస్ట్ జి.హరి వెంకట్ పిల్లలకు కార్టూన్ల ద్వారా, కదల ద్వారా ఎంత కష్టమైన అంశాన్ని అయినా సులువుగా నేర్చుకుంటారు అనేది బొమ్మలు నేర్పించి వివరించారు. నేటి తరం



విద్యార్థులు, నేర ప్రవృత్తికి ఎలా అలవాటు పడుతున్నారు, వాటి ప్రమాదాలను, వాటి నుంచి వారిని తప్పించి, మంచి పౌరులుగా ఎదిగేందుకు కావలసిన చర్యలను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఏ జాగ్రత్తలు తీసుకోవాలో తో పాటు గ్రామాలు, నివాస ప్రాంతాలు చైల్డ్ సెంట్రిక్ గా వుండాలి ప్రజలు అందరూ పిల్లలు అందరూ వాళ్ళ పిల్లలు అనుకోవాలి. వారికీ భద్రత కల్పించాలి, వారి ప్రవర్తనలో వచ్చే మార్పులు గమనిస్తూ వుండాలి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో విద్య కోసం ముఖ్యంగా ట్యూషన్ సెంటర్ల నిర్వహణకు సహకారం అందిస్తున్న " విశ్వ మానవ సంక్షేమ సంఘం " వ్యవస్థాపకులు మస్తాన్ రావు గారు సమాజం అంతా బాగుంటే పిల్లలు బాగుంటారు అందుకోసం పిల్లలలో కూడా విలువలు కోసం చెప్పాలి, పర్యావరణం, పరిశుభ్రత మొ,, వాటిలో పిల్లలు చురుకుగా పాల్గొనేలా ఈ సెంటర్లు వుండాలి అనేది వివరించారు. ఎల్లాజీ, షార్ట్ ఫిలిం డైరెక్టర్ మరియు ట్యూషన్ సెంటర్ నిర్వాహకులు ట్యూషన్ సెంటర్లు నిర్వహణ విధి విధానాలు, వీక్లీ, మంత్లి, ఏన్యువల్ మాడ్యూల్స్ తయారుచేయడం ప్రణాళికలు ఎలా సిద్ధం చేసుకోవాలో వివరించారు. పిల్లలు నేర్చుకోలేరు అని ఆందోళనలో వారి పై విపరీతమైన ఒత్తిడి తెస్తున్న తలిదండ్రులు విద్యాలయాలు ఆలోచించాలి వారు నేర్చుకునే విధంగా మనము చెబుతున్నామా అనేది ఆలోచించాలి. వాళ్ళంతట వాళ్ళు చదువుకోవాలని అనిపించే విధంగా సెల్ఫ్ లెర్నర్స్ గా తయారు చేయడం కోసం ఈ కేంద్రాలు కృషి చేస్తాయని రమాప్రభ అన్నారు. శిక్షణా శిబిరం లో పాల్గొన్న వారు చాలా సంతృప్తితో, ఆనందంతో, నేర్చుకున్న అంశాలను అమలుచేయడం కోసం ప్రయత్నం చేస్తామని తెలియజేసారు.

## గన్నవరంలో ప్రతిష్టాత్మకంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం

- ♦అన్ని శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు
- ♦ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వెల్లువెత్తిన జనం
- ♦పజల అర్జీలను జవాబుదారి విధానంతో స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తాం
- ♦ప్రజల సమస్యలను నేరుగా పర్యవేక్షిస్తోన్న గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు

జనసముద్రం న్యూస్ గన్నవరం ప్రతినిధి.జులై.15.
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక మళ్లీ ప్రారంభమైంది. గన్నవరం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలోని యస్.ఎమ్ కన్వెన్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తో కలసి ప్రారంభించారు.
మరింత జవాబుదారీతనంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని యార్లగడ్డ వెంకట్రావు అధికాలుకు సూచించారు. ఫిర్యాదులు పదేపదే పునరావృతం కాకుండా ప్రణాళికాతో పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వారి సమస్యలను, ఫిర్యాదులను సమర్పిస్తున్నారు.
గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పర్యవేక్షణలో కృష్ణాజిల్లా కలెక్టర్



డి.కె.బాలాజీ ఆధ్వర్యంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక" కార్యక్రమం గన్నవరంలో ప్రారంభం కాగా వివిధ శాఖలకు సంబందించిన అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా ప్రారంభమైన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ వినతులను శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు, కలెక్టర్కు డి.కె.బాలాజీకు నేరుగా సమర్పించారు. వ్యక్తిగత



సమస్యలతోపాటు సామాజిక సమస్యలు కూడా ఇందులో ఉన్నాయి.
ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, గన్నవరం నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బాధితులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారని, ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా జవాబుదారి పద్ధతితో పరిష్కరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో పింఛన్‌కు నోచుకోని అనేక మంది ప్రజలు, దివ్యాంగులు ఫిర్యాదులు చేశారని వాటన్నింటిని సహృదయంతో స్వీకరించి పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జనసేన బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేరస్తులు.భయపడే లాగా. ప్రజలు మెచ్చేలా పోలీస్ ఉద్యోగం నిర్వహించాలి:జిల్లా ఎస్పీ వెల్లడి

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 15
జిల్లా ఎస్పీగా కొమ్మి ప్రతాప శివ కిషోర్ ను 2018లో సివిల్స్ రాసి ఉత్తీర్ణత సాధించారు 2019 బ్యాచ్ ఐపీఎస్ గా విధుల్లో చేరారు. ప్రస్తుతమైన అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ చింతపల్లి సబ్ డివిజన్అల్లూరిసీతారామరాజుజిల్లాలోపనిచేస్తుండగా సాధారణ బదిలీలలో భాగంగా ఆయనను ఏలూరు జిల్లా ఎస్పీగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్పీ కి ప్రతిష్టాత్మకమైన ప్రైమ్ మినిస్టర్ సిల్వర్ కప్ కు ఆయన 2022 సంవత్సరంలో ఎంపికయ్యారు.
ఏలూరు జిల్లా ఎస్పీగా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి సిహెచ్ ద్వారకా తిరుమల రావు గారికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియ చేసినారు
ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ..నేరస్తులు భయపడేలాగా, ప్రజలు మెచ్చేలా పోలీస్ ఉద్యోగ నిర్వహణ చేస్తామనిలి
మహిళలపైజరుగుతున్నఅఘాయిత్యాలపైత్వరితగతిన దర్యాప్తులనుమహిళాపోలీస్‌సిబ్బందితో నిర్వహించుట



కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామని,పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితుల యొక్క సమస్యలను తెలుసుకొని సిబ్బంది వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, సిబ్బంది క్రమ శిక్షణ తోటి మెరుగైన ప్రజాసేవ అందించేలాగా సిబ్బందికి తగిన సూచనలు సలహాలు మరియు ఆదేశాలు ఇస్తామని, రహదారిప్రమాదాలనివారణకొరకుప్రత్యేకమైనటువం టి చర్యలు తీసుకుంటామని, సైబర్ నేరాలపై ప్రత్యేకమైనటువంటి అవగాహన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని, ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ దే నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించి వాటిపై కాల పరిమితి లోపు సత్వరమే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని గంజాయి రవాణా, మద్యం మరియు నాటు సారా అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేకమైనటువంటి చర్యలు తీసుకుంటామనిప్రజలకుమెరుగైనసేవలుఅందించుట కొరకు సిబ్బందిలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి కొరకు మరియు కొత్త చట్టాలు పట్ల అవగాహన కలిగించడానికి తగిన రీతిలో సిబ్బందిలో నైపుణ్యాన్ని పెంపొందించడంవరకుతర్పిదుని ఇస్తామని,ప్రజలకు అవసరమైన సమయాలలో తగిన రీతుల్లో సహాయ సహాయకారాల అందించడం కొరకు 112, మరియు జిల్లా ఎస్పీ వాట్సప్ నెంబర్ 9550351100 కు 24/7 అందుబాటులో ఉండేలాగా ఏర్పాటు చేస్తున్నట్లు, ప్రజలు వారి యొక్క సమస్యలను వాట్సాప్ నెంబర్ గాని డైల్ 112 గాని తెలియ చేసిన వెంటనే సత్వర న్యాయం అంద చేసేలాగా చర్యలు తీసుకుంటామని, మహిళల పట్ల మరియు మిస్సింగ్ కేసుల పట్ల, 174 సీఆర్పీసీ కేసులు పట్ల ప్రత్యేకమైనటువంటి శ్రద్ధను వహించి ప్రజలకు తనదైన శైలిలో సేవలు అందిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీగా ప్రతి బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ హామీ ఇచ్చినారు

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్ రావు జన్మదిన వేడుకలు

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :
కర్నూలు జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు 68వ జన్మదిన వేడుకలు సోమవారం ఉదయం కర్నూలు పట్టణంలోని కీర్తన అనాధాశ్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె శివన్న జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి దేవేంద్ర ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈకార్యక్రమంలో గుడిసె శివన్న మాట్లాడుతూ కేశన శంకర్ రావు బీసీల సమస్యల కోసం నిరంతరం పోరాడుతూ ఎన్నో ప్రశంసలు అందుకున్న వ్యక్తి ఎల్లప్పుడు బీసీలకు అందుబాటులో ఉంటూ రాష్ట్ర నలుమూలల కార్యక్రమాలు



ఉద్యమాలు చేస్తూ ఏన్నో ఫలాలు అందించడానికి గుర్తింపుగా ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఆయన పేరును పోస్టర్ షాపు కూడా ముద్రించడంజరిగింది.



ఈ కార్యక్రమంలో నాగార్జున గౌడ్, వడ్డే బాలాజీ, మధు యాదవ్, పర్ల సుంకన్న, కార్తీక్ఆశ్రమ నిర్వాహకులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం

జూలై 15 (జన సముద్రం న్యూస్ చింతపల్లి) చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బియన్ రెడ్డి నీలాద్రి హాస్పిటల్స్, మాల్ పద్మావతి హాస్పిటల్స్ నేతృత్వంలో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తెలిపారు..కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి శిబిరాన్ని లాంచనంగా ప్రారంభించారు.. చింతపల్లి మండల పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు 450 మంది పాల్గొని పరీక్షలు జరుపుకున్నారు... వారందరికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రత్యేక డాక్టర్లు పరీక్షలు అనంతరం ఆరోగ్య సలహాలు తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ప్రజలు కు నిర్వహించి నందుకు చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు పలువురు ప్రముఖులు అభినందనలుతెలియజేశారు.
మారుమూలగ్రామాలకువచ్చిహైదరాబాద్ హాస్పిటల్ డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రజలకు ఆరోగ్యం పట్ల తగు సూచనలు సలహాలు,జాగ్రత్తలు తెలియజేశారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడ వచ్చిన టువంటి ప్రజలకు తెలియపరచారు. అంతేకాకుండా ఈ వైద్య శిబిరంలో ఉచితంగా ఈసీజీ,షుగర్ ,బిపి పరీక్షలు చేసి, మరియు ఉచితంగా మందు లు ఇవ్వడం జరిగింది .






ఈ కార్యక్రమంలో నీలాద్రి హాస్పిటల్ డాక్టర్స్ సిద్ధార్ద్, ఆశ, వైద్య సిబ్బంది చంద్రశేఖర్, వెంకటేష్, ఓంకార్, రాజు, కృష్ణ,ప్రవీణ్, ప్రశాంత్, మణిదీప్, శ్రీకాంత్,సైదులు,ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,పి ఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎస్ఐ బి, యాదయ్య, కో ఆప్షన్ జాంగిర్, రియాజ్ పాషా,ఎంపిటిసిసదానందం,ఎల్లంకిఅశోక్, గోవింద రవి,దాచేపల్లిమధు,వెన్నంశేఖర్,వివిధపార్టీలనాయకులు,గ్రామప్రజలుతదితరులుపాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా ఉంటాం



జనసముద్రం ప్రతినిధి దేవరకొండ జులై :15 సెక్రటేరియట్ ముట్టడికి బయలుదేరిన బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేములరాజు,బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ఇతర నాయకులను అరెస్టు చేసి దేవరకొండ పోలీసు స్టేషన్ కు తరలింపు......
ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేములరాజు,బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ లు మాట్లాడుతూ..
రాష్ట్ర ముఖ్యమంత్రి ఏటువంటి భేషజాలకు పోకుండా నిరుద్యోగుల న్యాయమైన కోరికలను తీర్చే ప్రయత్నం చేయాలని వారు అన్నారు.

# శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత ను దక్కించుకున్న కాంట్రాక్టర్ వీరన్న



కామేపల్లి జనసముద్రం జులై:15: రాష్ట్రంలోనే అతిపెద్ద పశువుల సంతగా పేరుగాంచిన పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంతను గ్రామ సభ ద్వారా కాంట్రాక్టర్ భూక్యా వీరన్న కు అధికారులు సోమవారం అప్పగించారు. మండలంలోని కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాట 9 నెలలకు ఇప్పటికే మూడుసార్లునిర్వహించారు.గతమూడుసార్లునిర్వహించిన వేలంపాట లో కాంట్రాక్టర్ భూక్యా వీరన్న 1కోటి 46 లక్షల పదివేల రూపాయలకు పాడారు. కనీసమద్దతుధరరాలేదనిఉన్నతాధికారులకు నివేదిస్తామని అధికారులు ఆరోజు వెల్లడించారు.
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి సోమవారం గ్రామసభ సంత ఆవరణలో నిర్వహించారు. ఈ గ్రామ సభకు హాజరైన ప్రజలందరు కాంట్రాక్టర్ వీరన్న కు సంతను అప్పగించాలని ఏకగ్రీవంగా సంతకాలు చేసి తీర్మానం చేయడంతో వీరన్న కు సంతను అప్పగిస్తూ ధ్రువీకరణ పత్రం అధికారులు అందజేశారు. సంత ఆవరణ ప్రాంతంలో
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై సాయికుమార్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సొసైటీ చైర్మన్ హనుమంతరావు, ఎంపీడీవో జి రవీందర్, ఏన్కూరు, ఖమ్మం రూరల్, మండలాల పంచాయతీ ఆఫీసర్లు జీవి నారాయణ, రాజారావు, కొమ్మినేపల్లి, కామేపల్లి, నెమలిపురి గ్రామపంచాయతీ కార్యదర్శులు నెహ్రు, అనిల్ కుమార్ , శివ కోటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అనర్హులైన ఆసరా పింఛన్ దారులకు నోటీసులు



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరిలో అర్హత లేకున్నప్పటికీ ఆసరా పింఛన్లు పొందుతున్న వారి లెక్కను మున్సిపల్ అధికారులు తేల్చారు.పట్టణంలో 4,995 మంది పలు రకాల పింఛన్లను పొందుతున్నారు.ఇందులో 727 మంది దివ్యాంగులు ఉన్నారు. వీరిలో 8 మందిని అనర్హులుగా మున్సిపల్ అధికారులు గుర్తించారు.సమగ్ర విచారణ అనంతరం అనర్హులకు నోటీసులు జారీ చేస్తామని కమిషనర్ రామాంజుల రెడ్డి తెలిపారు.

# బాలికల విద్య వారి భవితకు భద్రత -ఎఫెర్ట్ డైరెక్టర్



బోనకల్, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, జూలై 15:
బాలికల విద్య వారి భవిష్యత్ కు భద్రత కల్పిస్తుందని ఏఫర్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్ కుమార్ అన్నారు, సోమవారం మండలం లోని ముష్టికుంట రైతు వేదికలో ఏర్పాటు చేసిన "పూరీపధాయి దేశ్ కి భలాయి" కార్యక్రమంలో అయన పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఎఫెర్ట్ సంస్థ ఆధ్వర్యంలో సెంటర్ ఇంచార్జ్ శ్రావణి, కమ్యూనిటీ ఆర్గనైజర్ అరుణకుమారి నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అరుణకుమారి మాట్లాడుతూ బడి ఈడు బాలికల విద్య ఈ దేశ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు బాలికల విద్య పట్ల సామాజిక వైఖరిలో మార్పు కోసం దేశవ్యాప్తంగా నిర్వహించే ఏడు వారాల అవగాహన కార్యక్రమంలో బాలికల విద్య పై మీటింగ్ ల ద్వారా సామజిక చైతన్యం కలిగిస్తున్నామన్నారు ,ప్రాజెక్టు డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో చిన్నారులందరికీ 14 సంవత్సరాల వయసు వరకు సార్వత్రిక విద్యను అందించడానికి ఉద్దేశించిన ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చిన సందర్భంగా బడి మానేసిన పిల్లల్ని పాఠశాలలోనికి లేదా కళాశాలకు తీసుకురావడం సామాజిక భాధ్యతగా భావిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ విజయ కుమార్, కోఆర్డినేటర్ సురేష్,కమ్యూనిటీ ఆర్గనైజర్ అరుణకుమారి, సెంటర్ ఇన్చార్జి శ్రావణి, టి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ ను వెంట ఉంచుకోవాలి



జన్నారం మండల విలేకరి, జన సముద్రం న్యూస్, జూలై 15
ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ ను వెంట ఉంచుకోవాలని జన్నారం మండల సెకండ్ ఎస్సై సత్తార్ సూచించారు. సోమవారం మధ్యాహ్నం జన్నారం మండల కేంద్రంలోని ధర్మారం చౌరస్తాలో ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలను నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. వాహనదారులు వాహనాలను పరిమిత వేగంతో నడపాలని ఆయన సూచించారు. అలాగే ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్ కాగితాలను వెంట ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ కాలనీ నవాబుపేట పాఠశాలకు స్పోర్ట్స్ గిఫ్ట్ అందజేత



చిగురుమామిడి(జన సముద్రం న్యూస్, జూలై 15)కరీంనగర్ జిల్లా : చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామంలో గల బీసీ కాలనీ మండల ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మండలంలో మొట్టమొదటిగా పూర్తి చేశారు.అమ్మ ఆదర్శ పాఠశాల మండల స్పెషల్ ఆఫీసర్,జిల్లా అడిషనల్ డిఆర్డిఓ సునీత మొదటగా పూర్తి చేసిన పాఠశాలలకు గిఫ్ట్ అందజేస్తానని గత సమీక్ష సమావేశంలో చెప్పారు.కాగా సోమవారం జిల్లా విద్యాధికారి సిహెచ్ జనార్ధన్ రావు,మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి,బీసీ కాలనీ నవాబుపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ,వివో అధ్యక్షురాలికి స్పోర్ట్స్ గిఫ్టును అందజేశారు.
ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు సునీత పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేలా కృషి

జన్నారం మండలం విలేఖరి,
జన సముద్రం న్యూస్, జూలై 15
ప్రజల నుండి వచ్చిన వివిధ దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని జన్నారం మండలతాసిల్దార్రాజమనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ అన్నారు. సోమవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించినప్రజావాణికార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వారు స్వీకరించారు. ఆయా దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.



ఈ కార్యక్రమంలో జన్నారం మండల ఎంపీఓ సింగిడి రమేష్,పలుశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కూలీలకు వాన కవర్లు పంపిణీ చేసిన పాల భాస్కర్



యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో మహిళ కూలీలు వర్షంలో తడవకుండా పనిచేయుటకు వీలుగా పలువురు మహిళా కూలీలకు వాన కవర్లను సామాజిక కార్యకర్త పాల భాస్కర్ తన సొంత ఖర్చులతో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ వాన కవర్లు అందజేయడం వల్ల తనకుచాలా సంతోషం కలిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కూలీలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలి:సిపిఎం




యాదాద్రి భువనగిరి జిల్లా జులై.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ వలిగొండ పట్టణంలో వెలువర్తి రోడ్డు నుండి పాత ఎమ్మార్వో కార్యాలయం వెళ్లే దారిలో మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని,కాల్వకు ఇరువైపుల పెరిగిన పిచ్చి చెట్లను వెంటనే తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.సమస్యను పరిశీలించి మాట్లాడారు.పేరుకుపోయిన చెత్తతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు కూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడు మృతి



జనసముద్రం న్యూస్ మెదక్ జిల్లా
చిన్న శంకరంపేట్ మండలం జులై 14
ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధి గజగట్లపల్లిలో సోమవారం చోటు చేసుకుంది.
స్థానిక ఎస్సై నారాయణ తెలిపిన వివరాలు... గ్రామానికి చెందిన రమేష్ గేదల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.
కొంత కాలంగా గేదాల వ్యాపారం సరిగ్గా కావడం లేదని, వ్యాపారం కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక సతమతమయ్యేవాడని భార్య మహేశ్వరి తెలిపింది. వారం రోజుల క్రితం పురుగుమందు తగగా కుటుంబ సభ్యులు మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఉదయం చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందాడు.మృతుని తండ్రి నర్సింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# చిన్న వంతెనలకు గ్రిల్స్ ఏర్పాటు చేయాలి

జన్నారం మండల విలేకరి,
జనసముద్రం న్యూస్, జూలై 15
జన్నారం మండలంలోని పలు గ్రామాల నుండి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న చిన్న వంతెనలపై గ్రిల్స్ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరారు. జన్నారం మండలంలోని తపాలాపూర్ చెక్పోస్ట్ నుండి ఇందన్ పల్లి గ్రామం వరకు ఉన్న ప్రధాన రహదారిపై చాలా చిన్న వంతెనలు ఉన్నాయి. వాటి ఎత్తు తక్కువగా ఉండడంతో వేగంగా వెళ్లే వాహనాలు అదుపుతప్పి పడిపోవడంతో పలువురు గాయపడుతున్నారు.
ఆచిన్నవంతెనలఎత్తునుపెంచితేప్రమాదాలునివారించవచ్చని మండల ప్రజలు అన్నారు. ప్రభుత్వం స్పందించి ఆ



చిన్నవంతెనలపైగ్రిల్స్ ఏర్పాటు చేయాలని వారు కోరారు.

# డిండి ప్రజావాణిలో ముమ్మరంగా దరఖాస్తులు



జనసముద్రం జూలై 15: డిండి: రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల వ్యాప్తంగా పలు గ్రామాల ప్రజలు పలు సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్నారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 17 దరఖాస్తులుఅందినట్లుఎంపీడీవోడానియల్తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ సమస్యలపై వంగాల శేఖర్ రెడ్డి దరఖాస్తు చేశారు.డిండి మండల కేంద్రంలో కోతుల బెడద పై,వీధి కుక్కల స్వైర్య విహారంపై,పందుల సంచారం పై దరఖాస్తు చేస్తూ వాటిని నిర్మూలించుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.ఈనాటి ప్రజావాణికి మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డానియల్, వ్యవసాయాధికారి నాగేశ్వరరావు, వైద్యాధికారి శైలి,పంచాయతీ ఏ.ఈ విజయ్,ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక రెడ్డి,ముజీబ్,వివిధ శాఖల అధికారులు,గ్రామకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram